# ప్రజా తపన

prajathapana.com

News that matters




సుఖాలను తెంచమని వేదాంతం చెప్పదు, కానీ వాటిని అతిక్రమించి అతీతులమని అంటుంది.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 18 శనివారం 25 ఫిబ్రవరి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## సమిష్టి అజెండానే ముఖ్యం



**న్యూఢిల్లీ :**

మరింత సురక్షితమైన, విశ్వసనీయమైన, సమర్థవంతమైన పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని సృష్టించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన డిజిటల్ చెల్లింపులు పర్యావరణ వ్యవస్థ, పాలన, ఆర్థిక, జీవనోపాధిని సమూలంగా మార్చిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. బెంగళూరులో ప్రారంభమైన జీ-20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ వినియోగదారులు, తయారీదారులు భవిష్యత్తు గురించి ఆశాజనకంగా, నమ్మకంగా ఉన్నారని.. మీరు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అదే సానుకూల స్ఫూర్తిని అందించాలని అన్నారు ప్రధాని మోదీ. మీ చర్చ ప్రపంచంలోని అత్యంత బలహీనమైన పౌరులపై దృష్టి పెట్టాలని తాను కోరుతున్నాని అన్నారు. గ్లోబల్ ఎకనామిక్ లీడర్‌షిప్ ఒక సమగ్ర ఎజెండాను రూపొందించడం ద్వారా

(మిగతా 2లో)

## గవర్నర్ గా జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆయన చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీకి మూడో గవర్నర్ గా సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ అయిన మూడో న్యాయమూర్తిగా నజీర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. జనవరిలో పదవీ విరమణ చేసిన ఆయన ఫిబ్రవరి మాసాంతానికి ఒక రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేస్తుండటం విశేషం.నూతన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ప్రస్థానం.. బిశ్వభూషణ్ హరిచందన్ స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం స్వీకారం చేశారు. 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో జన్మించిన అబ్దుల్ నజీర్.. మంగళూరులో న్యాయవిద్యను అభ్యసించారు. 1983లో కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో అడ్వకేట్?గా ప్రాక్టీస్ మొదలు పెట్టారు.2003 మే నెలలో కర్ణాటక హైకోర్టు అడిషనల్? న్యాయమూర్తిగా



నియమితులయ్యారు. ఆ తర్వాత అదే హైకోర్టులో పర్మినెంట్? న్యాయమూర్తిగా అవకాశం చేజిక్కించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తూనే 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పదోన్నతి లభించింది.



## హిండెన్ బర్గ్ నివేదిక నిషేధించలేం

**న్యూఢిల్లీ :**

హిండన్‌బర్గ్ - అదానీ అంశంపై దాదాపు నెల రోజులుగా చర్చ జరుగుతూనే ఉంది. అదానీ గ్రూప్ షేర్‌లూ ఒక్కసారిగా కుప్ప కూలాయి. హిండన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌పై అదానీ స్వయంగా స్పందించినా లాభం లేకుండా పోయింది. ఈ వివాదం సుప్రీం కోర్టు వరకూ వెళ్లింది. అయితే...మీడియాలో పదేపదే హిండన్‌బర్గ్ రిపోర్ట్ గురించి ప్రస్తావించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. ఈ వార్తల్ని ప్రసారం చేసే మీడియాను బ్యాన్ చేయాలని ఆ పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం మీడియాపై నిషేధం విధించడం కుదరదని తేల్చి చెప్పింది. తాము కేవలం తీర్పు మాత్రమే ఇవ్వగలమని,

(మిగతా 2లో)

## సీఎంకు లోకేష్ సెల్ఫీ చాలెంజ్

**తిరుపతి** :

యువగళం పాదయాత్రలో భాగంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వివిధ వర్గాలకు చెందిన ప్రజల్ని కలుస్తూ వెళ్తున్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రానికి వచ్చిన ఐటీ కంపెనీల వద్ద సెల్ఫీ దిగి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా నారా లోకేశ్ తిరుపతి సమీపంలో రేణిగుంటలో పర్యటిస్తుండగా అక్కడ జోహో ఐటీ కంపెనీని సందర్శించారు. ఉద్యోగులతో మాట్లాడారు. తాను ఐటీ మంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన కంపెనీ వల్ల అక్కడ మహిళా ఉద్యోగినులు సంతోషంగా ఉన్నారని, వారితో ఓ సెల్ఫీ దిగి పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ సీఎం జగన్‌కు ఓ సవాలు విసిరారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లో ఒక్క కంపెనీ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి తెచ్చిన కంపెనీల ముందు సెల్ఫీ దిగి పోస్ట్ చేయాలని సవాలు చేశారు."జగన్ రెడ్డి ఇదిగో నేను రేణిగుంటకు తెచ్చిన జోహో ఐటీ కంపెనీ.. జోహో కంపెనీలో పనిచేస్తున్న నా చెల్లెమ్మల కళ్ళలో ఆనందం చూడు జగన్ రెడ్డి. ఇక్కడ వంద మంది యువతీ, యువకులు పని చేస్తున్నారు. నీ



హయాంలో ఒక్క కంపెనీ అయినా వచ్చిందా? ఉన్న కంపెనీలు పక్క రాష్ట్రానికి తరిమేసి, ఉద్యోగాలు లేకుండా చేసే జగన్ రెడ్డికి ఉద్యోగం వస్తే యువతీ, యువకులు పడే ఆనందం గురించి తెలియాలి అనుకోవడం అత్యాశే అవుతుంది""టిడిపి హయాంలో వచ్చిన కంపెనీల ముందు నేను సెల్ఫీ దిగుతాను. జగన్ రెడ్డి తెచ్చిన లిక్కర్ కంపెనీలు తప్ప ఏమైనా ఉంటే సెల్ఫీ దిగి పోస్ట్ చెయ్యాలని కోరుతున్నాను. నేను మంత్రిగా ఉన్నప్పుడు రేణిగుంటలో ఏర్పాటు చేసిన జోహో సాఫ్ట్ వేర్ కంపెనీని సందర్శించి అక్కడ ఉద్యోగులతో సెల్ఫీ దిగాను. వై.కన్వెన్షన్ హాలులో యాదవ సామాజికవర్గీయులతో సమావేశ మయ్యాన ం. తిరుపతి నియోజకవర్గంలో నా పాదయాత్ర ప్రవేశించింది" అని నారా లోకేశ్ ట్వీట్లు చేశారు."జగన్ రెడ్డి గారి అధ్వాన పాలనకి మరో పసిగుడ్డు కళ్లు తెరవకుండానే కన్నుమూసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ పనసబంద గ్రామానికి చెందిన భానుకి గర్భశోకం మిగిల్చింది వైసీపీ సర్కారు నిర్లక్ష్యమే. పురిటినొప్పులు వచ్చిన గర్భిణిని తీసుకెళ్లేందుకు సరైన రోడ్డు లేదు, 108 వాహనం రాదు, మేము తెచ్చిన ఫీడర్ అంబులెన్సులు మూలన పెట్టేశావు. దిక్కుతోచని స్థితిలో డోలీపై భానుని ఆస్పత్రికి తరలిస్తే బిడ్డ అడ్డం తిరిగి చనిపోయింది. ఈ పాపం నీదే జగన్ రెడ్డి!" అని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.



## ఎవరినీ వదలం

**నారా చంద్రబాబు నాయుడు**

**గన్నవరం**

గన్నవరంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. వైసిపి గూండాల దాడిలో ధ్వంసమైన తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని, నాటి దాడిలో తగలబెట్టిన వాహనాలను పరిశీలించారు. దాడి వివరాలను పార్టీ నేతలు, కార్యకర్తలు అధినేతకు వివరించారు. దాడులకు గురైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా కుటుంబాన్ని చంద్రబాబు పరామర్శించారు. పార్టీ కార్యాలయం వద్ద మీడియాతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. పోలీసులతో కలిసి వచ్చి, వారి సహకారంతో దాడులు చేయడం కాదని, ప్రత్యర్థులకు దమ్ముంటే లగ్నం పెట్టి ఎన్ని వేల మందితో వస్తారో రావాలని, తేల్చుకోడానికి తాము సిద్ధమేనని చంద్రబాబు ఈ సందర్భంగా సవాలు చేశారు. పోలీసుల్ని పక్కన పెట్టి ముందుకు వస్తే అక్కడే తేల్చుకుందామ న్నారు. గన్నవరంలో

(మిగతా 2లో)

ప్రజాతపన
prajathapana.com
News that matters

# ఇస్తాంబుల్ టు ఇస్లామాబాద్....




## పెరుగుతున్న త్రివర్ణపతాక విలువ

**న్యూఢిల్లీ :**

టర్కీలో కలకలం రేగింది. చుట్టూ విధ్వంసం నెలకొంది. టర్కీ స్నేహితులు అని పిలవబడే వారు కూడా సహాయం చేయలేనప్పుడు, మోడీ దూతలు టర్కీకి చేరుకోవడం ద్వారా త్రివర్ణ పతాకం విలువను పెంచుతున్నారు. టర్కీ భారతదేశానికి వ్యతిరేక వైఖరితో ఉంది. కానీ ప్రధాని నరేంద్ర మోడీ, ప్రాణాలను కాపాడటానికి ఒక చర్య తీసుకున్నారు. ఆ తర్వాత టర్కీలోనూ చప్పట్లు కొట్టగా, పాకిస్థాన్‌లోనూ మోడీపై ప్రశంసలు కురిపించారు.టర్కీలో హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్థాన్‌లో ప్రధాని నరేంద్ర మోదీకి జయ జయకారాలు.. మోదీ సర్కార్ చర్య అంతర్జాతీయ దౌత్య సమీకరణాలన్నింటినీ మార్చివేసింది.. టర్కీలోని భూకంప బాధితుల వద్దకు భారత్ మొదట రెస్క్యూ టీమ్‌ను పంపింది.. ఏ దేశం ప్రకృతి వైపరీత్యంలో చిక్కుకున్నా.. నేనున్నానంటూ భారత్ అభయహస్తాన్ని అందిస్తుంది. వారి కన్నీటిని తుడిచేందుకు ముందుకు వస్తుంది. మహా విలయంతో మాటలకందని విషాద సంద్రంలో మునిగిన టర్కీకి 'ఆపరేషన్ దోస్త్'తో అండగా నిలిచింది భారత్. ఎన్డీఆర్ఎఫ్, డాగ్ స్క్వాడ్‌లను ఆ దేశానికి పంపి భూకంప శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది. దీనికి తోడుగా భూకంప బాధితుల కోసం ప్రత్యేక విమానాల్లో వైద్య పరికరాలు, మందులు, ఇతర అత్యవసరాలను పంపింది భారత్. ఈ విషయంలో ప్రధాని మోదీ చూపిన చొరవను టర్కీ పాలకులు మనసారా మెచ్చుకున్నారు.భూకంప బాధిత టర్కీకి కష్టకాలంలో అండగా నిలుస్తామంటూ కొన్ని దేశాలు కేవలం మాట సాయానికి పరిమితమయ్యాయి. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించి చేతులు దులుపుకున్నాయి. అయితే ఈ విషయంలో భారత ప్రధాని మోదీ మాటలకు పరిమితంకాకుండా.. దీన్ని చేతల్లో చేసి చూపించారు. భారత్ రుణం తీర్చుకోలేనిదంటూ టర్కీ పాలకులు, ప్రజల నుంచి ప్రశంసలు పొందారు.టర్కీ అంతటా హిందుస్థాన్ జిందాబాద్ నినాదాలు మిన్నంటడం చూస్తుంటే.. ప్రధాని మోదీ తీసుకున్న ప్రత్యేక చొరవ దీనికి కారణంగా కనిపిస్తోంది.. మోదీ దేవదూతలా అక్కడివారికి కనిపిస్తున్నారు. భూకంపం వచ్చి ఆ దేశం అతలాకుతలమైన తర్వాత.. చాలా వేగంగా స్పందించి సహాయక బృందాలను పంపిన మొదటి దేశం భారత్ నిలిచింది. టర్కీ భూకంపం వార్త తెలిసిన వెంటనే ప్రధాని మోదీ 152 మంది సభ్యులతో కూడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని అక్కడికి పంపించారు.ఈ బృందంలో 18 నెలల వయసున్న కవలలను ఇంటి వద్దే వదిలిన ఓ తల్లి కూడా సభ్యురాలిగా అక్కడి వెళ్లారంటే దాని వెనుక ప్రధాని మోదీ అందించిన స్ఫూర్తి కావడం విశేషం. అక్కడి ప్రజల ప్రాణాలు కాపాడటానికి ఆమె యూనిఫాం వేసుకొని దేశం కాని దేశానికి తరలి వెళ్లింది. "నేను నా కవల పిల్లలను నా అత్తమామల దగ్గర వదిలేశాను. నేను ఇంత కాలం వారిని విడిచిపెట్టడం ఇదే మొదటిసారి. కానీ ఆపరేషన్‌కు స్వచ్ఛందంగా ముందుకు రావడంలో ఎలాంటి ఇబ్బంది లేదని సుష్మా యాదవ్ తెలిపారు. ఆపరేషన్‌కి వెళ్లే సమయంలో ఆమె తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బంది లేదని సబ్ ఇన్‌స్పెక్టర్ శివాని అగర్వాల్ తెలిపారు.అధికారులు దౌత్య నిబంధనలు పూర్తి చేయడానికి సమయం లెక్కచేయకుండా వందల కొద్దీ పత్రాలను ప్రాసెస్ చేశారు. అక్కడికి చేరుకొన్న భారత బృందం 10 రోజుల పాటు వేలాది మందికి సేవలు అందించి ఇటీవలే స్వదేశానికి తిరిగివచ్చింది.

మొత్తం మూడు బృందాల్లో 152 మంది సభ్యులను, ఆరు జాగీలాలను అక్కడకు పంపేందుకు గంటల్లోనే సిద్ధం చేశారు. వీరిలో కేవలం కొందరికే దౌత్య పాస్‌పోర్టులు ఉన్నాయి. కోల్‌కతా, వారణాసిలోని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఫ్యాక్స్, ఈమెయిల్స్‌లో పంపిన వందల పత్రాలను విదేశాంగ శాఖ రాత్రికి రాత్రే ప్రాసెసింగ్ చేయడం వెనుక ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి కోణం కనిపిస్తుంది. ప్రతి క్షణం టర్కీకి మన బృందాలను పంపించేందుకు ఆయన తీసుకునన చొరవ చెప్పాల్సిన అవసరం లేదు. టర్కీ దౌత్య అధికారులతో మాట్లాడుతూ.. మన అధికారులకు దిశా నిర్దేశం చేశారు ప్రధాని మోదీ.ఆపరేషన్ దోస్త్‌లో పాలుపంచుకున్న భారత రిస్క్యూ టీమ్‌ను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. వారితో ప్రత్యేకంగా భేటీ అయిన ప్రధాని.. మీ సేవలు దేశ గౌరవాన్ని ఇనుమడింపజేశాయని కొనియాడారు. మహా విలయంలో చిక్కుకున్న టర్కీకి బాసటగా నిలిచిన భారత్.. యావత్ ప్రపంచ దేశాల ప్రశంసలు అందుకుంటోంది. విపత్కర పరిస్థితుల్లో టర్కీకి నిలిచి భారత్ తన అంతర్జాతీయ పరపతిని మరింత పెంచుకుంది. ఈ దిశగా ప్రధాని మోదీ చేసిన మార్గదర్శనం దేశానికి ప్రత్యేక గౌరవాన్ని సాధించిపెట్టింది.

# సమిష్టి అజెండానే ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే ప్రపంచ నమ్మకాన్ని తిరిగి పొందగలుగుతుందని సూచించారు ప్రధాని మోదీ.భారతీయ వినియోగదారులు భవిష్యత్తు గురించి ఆశాజనకంగా, నమ్మకంగా ఉన్నారు. మీరు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అదే సానుకూల వైఖరిని అందిస్తారని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.కోవిడ్ మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. అనేక దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు, ఇప్పటికీ ఆ పరిణామాలను ఎదుర్కొంటున్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. మా ఉ20 ఛైర్మన్‌షిప్ సమావేశానికి వచ్చిన గ్లోబల్ ఉ20 గెస్టులు ఐఖఎని ఉపయోగించడానికి అనుమతించే కొత్త ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌ను సృష్టించామని.. ఇది భారత డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్ అని అన్నారు.బెంగళూరులో జరిగిన జీ20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల తొలి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పాల్గొన్నారు.

# ఆగిపోతున్న చిట్టి గుండెలు.



ఆస్పత్రికి తరలించే సమయం కూడా లేకుండా సడన్ డెత్‌లు ఇప్పుడు షాక్‌కి గురి చేస్తున్నాయి. క్షణ క్షణానికీ కౌంట్‌డౌనే. ఔను.. చూస్తుండగానే కుప్పకూలిపోతున్నారు. కళ్లముందే ప్రాణాలు పోతున్నాయ్.. ఏమైందో తేరుకుని అఖ్ఖీ చేసేలోపే జరగాల్సిన ఘోరాలు జరిగిపోతున్నాయ్. ఈ మధ్య కాలంలో ఇలాంటి సడన్ హార్ట్ ఎటాక్‌లు పెరిగిపోయాయి. సికింద్రాబాద్‌లో జిమ్ చేస్తూ విశాల్ చనిపోతే.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనూ ఓ 28 ఏళ్ల యువకుడు చనిపోయాడు. కె.గంగవరం మండలం యండగండికి చెందిన గ్రామ వాలంటీర్ రాజాబాబుకు 28 ఏళ్లు. ఈనెల 16నే పెళ్లైంది. ఇంతలోనే గుండెపోటుతో అతను చనిపోవడంతో పెళ్లింట్లో విషాదం నెలకొంది. హార్ట్ ఎటాక్‌తో అతను చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు షాక్‌లో ఉన్నారు. ఇంత అర్థాంతరంగా మృత్యువు మింగేస్తుందని అనుకోలేదంటూ కన్నీరు పెడుతున్నారు.

సికింద్రాబాద్‌లో కానిస్టేబుల్ విశాల్, కోనసీమలో వాలంటీర్ రాజాబాబులు సడన్‌గా హార్ట్ ఎటాక్‌తో చనిపోయినట్టే.. నిన్నటికి నిన్న హైదరాబాద్ కాలాపత్తర్‌లో ఓ వ్యక్తి ఇలానే మరణించాడు. ఓ నిఖాకు హాజరైన రబ్బానీ అనే వ్యక్తి సడన్ డెత్ అందరినీ షాక్‌కు గురిచేసింది. వరుడితో మాట్లాడుతూ, సరదాగా ఉంటూనే క్షణాల్లోనే హార్ట్ ఎటాక్‌తో ప్రాణాలు కోల్పోయాడు. మనిషి జీవితానికి గ్యారెంటీ లేదని నిరూపిస్తున్నాయి.. ఈ వీడియోలన్నీ చూస్తుంటే మామూలుగా ఫిట్‌గా ఉన్నాం అనుకునే వాళ్లకు కూడా గుండెల్లో దడ పుట్టేలా ఉంది. ఎందుకిలా జరుగుతోంది.. ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్‌లో తేడా వల్లా లేదంటే కరోనా తర్వాత వస్తున్న ఆరోగ్య సమస్యలు దీనికి కారణమా?!! ఎవరూ స్పష్టమైన కారణం చెప్పలేకపోతున్నారు. ఆగిపోతున్న చిట్టి గుండెలు.పునీత్ రాజ్‌కుమార్ నుంచి నిన్నటికి నిన్న తారకరత్న మరణం వరకూ ఎందుకిలా సడన్‌గా కుప్పకూలిపోతున్నారో తలచుకుంటేనే భయపడేలా ఉంటున్నాయ్ సంఘటనలు. వయసు పైబడిన వారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారో, స్థూలకాయుల్లోనో గుండెపోటు వచ్చిందనే వార్తలు ఇప్పుడు యువకులకు కూడా పాకడం.. ఇప్పుడు చిన్న పిల్లలు కూడా గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది.

# ఎవరినీ వదలం

(మొదటిపేజీ తరువాయి)



పోలీసులు దొంగల్లా వ్యవహరించారని.. .ఘటన దగ్గరకు బాధితుల కోసం అడ్వకేట్ ఆన్ డ్యూటీలో వస్తే అతనిపైనా కేసు పెట్టారని అన్నారు. పోలీసుల్ని రెచ్చగొట్టి ఎవరు ఇప్పుడు తప్పుడు పనులు చేయించినా, చివరకు శిక్షలు పడేది పోలీసులకేనన్నారు. తమది బెదిరిస్తే పారిపోయే పార్టీ కాదని అన్నారు. వెనుకబడిన వర్గానికి చెందిన దొంతు చిన్నా ఇంటిపై రౌడీలు దాడి చేయడాన్ని ఖండించారు. తాను ఎయిర్ పోర్టుకు వస్తే 1000 మంది పోలీసులను పెట్టారని .. గన్నవరం ఏమైనా పాకిస్తాన్లో ఉందా అని ప్రశ్నించారు. టీడీపీ ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే అసలు దాడులే జరిగేవి కాదన్నారు. గన్నవరం సిఐ బీసీ వర్గానికి చెందినవాడైతే అట్రాసిటీ కేసులు ఎలా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి రాగానే ఈ ఘటనలపై ఎంక్వైరీ వేసి మక్కెలిరగ తంతానని వార్నింగ్ ఇచ్చారు. తాను ఎప్పుడూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినా ఎప్పుడు అడ్డుకోలేదన్నారు. పార్టీ కార్యాలయంపై దాడులు చేసిన వారిపై ఇప్పటి వరకు దర్యాప్తు ప్రారంభించలేదని చంద్రబాబు ఆరోపించారు. బాధితులు టీడీపీ వాళ్లైతే వాళ్ల మీదే కేసులు పెట్టారని, పోలీసుల తీరు చూసి అంతా సిగ్గుతో తలదించు కుంటున్నారన్నారు. పోలీసులు చేసిన సిగ్గుమాలిన పనిని వారి ఇళ్లలో కుటుంబ సభ్యులు సమర్థిస్తే తాను కూడా సమర్థిస్తానని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలనపోయే వరకు పోరాడుతూనే ఉంటానన్నారు. ఈ రోజు టీడీపీ కార్యాలయం మీదే కదా దాడి అని వదిలేస్తే రాష్ట్రంలో భవిష్యత్ లో ఎవరికి రక్షణ లేకుండా పోతుందని హెచ్చరించారు. ప్రభుత్వం మీద పోరాడటానికి ప్రజలే ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సైకో పాలనను తరిమి కట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. గెలిపించుకున్న వారినే కొట్టించిన ఎమ్మెల్యేను అంతా గుర్తు పెట్టుకోవాలని, వడ్డీతో సహా తిరిగి చెల్లిద్దామన్నారు. మళ్లీ మంచిరోజులు వస్తాయని కార్యకర్తలకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. గన్నవరంలో టీడీపీ శ్రేణుల్ని కాపాడుకుంటానని చెప్పారు. ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. విమర్శలకు సమాధానాలు చెప్పాలని, చేతకాని వాళ్లే ఇలా దౌర్జన్యాలు చేస్తారని, పోలీసుల్ని అడ్డు పెట్టుకుని దాడులు చేస్తారని ఎద్దేవా చేశారు. గన్నవరంలో జరిగిన దుర్మార్గాన్ని రాష్ట్ర ప్రజలంతా చూశారని, టెర్రరిస్టు కూడా అలా చేయరని, గన్నవరం ప్రజలందరిని భయభ్రాంతులు చేశారని చంద్రబాబు ఆరోపించారు.

# హిండెన్ బర్గ్ నివేదిక నిషేధించలేం

(మొదటిపేజీ తరువాయి)

బ్యాన్ చేయడం సరికాదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. అడ్వకేట్ ఎల్ఎల్ శర్మ ఈ పిటిషన్ వేశారు. అయితే..ఇప్పటికే హిండన్‌బర్గ్ రిపోర్ట్‌కు సంబంధించిన నాలుగు పిటిషన్లను రిజర్వ్‌లో పెట్టింది సర్వోన్నత న్యాయస్థానం. అదానీ గ్రూప్ మోసం చేసిందంటూ ఈ పిటిషన్‌లలో ప్రస్తావించారు. పిటిషన్ వేసిన అడ్వకేట్ ఎల్ఎల్ శర్మ...ాఇఃఎ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. అంతే కాదు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ విచారణ జరిపించాలని, హిండన్ బర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్‌పై కేసు నమోదు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. మీడియా దీన్ని రిపోర్ట్ చేయకుండా కట్టడి చేయాలని కోరారు. సుప్రీం కోర్టు మాత్రం ఇది సాధ్యం కాదని తేల్చి చెప్పింది. అదాని హిండన్‌బర్గ్ కేసు విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసింది. దీనిపై విచారణకు ప్రత్యేక కమిటీ నియమించాలని గతంలోనే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు ాఇఃఎ కొందరి పేర్లను ప్రతిపాదించింది. ాఇఃఎ తరపున వాదించే సోలిసిటర్ జనరల్ ఈ వివరాలు కోర్టుకి సమర్పించారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కమిటీకి లీడర్‌గా నియమించే నిర్ణయం కోర్టుదేనని తేల్చి చెప్పారు సోలిసిటర్ జనరల్. అయితే...ాఇఃఎ ప్రతిపాదించిన పేర్ల జాబితాను సీల్డ్ కవర్‌లో అందించడాన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ కమిటీలో సభ్యులు ఎవరు ఉండాలో కోర్టే నిర్ణయిస్తుందని, అలా అయితే తప్ప పారదర్శకత ఉండదని తేల్చి చెప్పింది. ప్రస్తుతం విధుల్లో ఉన్న సుప్రీంకోర్టు జడ్జ్ నేతృత్వంలో కమిటీని నియమించలేమని, ఆ బాధ్యతను మాజీ జడ్జ్‌కే అప్పగిస్తామని స్పష్టం చేసింది ధర్మాసనం. "మేం ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తే అది ప్రభుత్వం నియమించిన కమిటీ అయిపోతుంది. ఈ కమిటీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండాలి" ఫిబ్రవరి 10 వ తేదీన సుప్రీం కోర్టు "ప్రత్యేక కమిటీ" నియమించాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అంగీకరించిన కేంద్రం ఆ కమిటీలోని సభ్యుల పేర్లనూ కోర్టు ముందుంచింది. అయితే...ఇదే సమయంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. కమిటీ నియమించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అన్ని విధాలుగా పారదర్శకంగా ఉందని తేల్చి చెప్పింది.

## మళ్లీ అమరావతి భూముల విచారణ

**విజయవాడ :**

అమరావతి భూముల కేసులో సీఐడి మరోసారి విచారణ వేగవంతం చేసింది. మాజీ మంత్రి నారాయణ కుమార్తె ఇంట్లో సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని నివాసం ఉంటున్న ఆమె ఇంట్లో సీఐడీ అధికారులు ఈ ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటించడంతో అప్పటి మంత్రిగా ఉన్న నారాయణ అక్రమాలకు పాల్పడ్డారని ఏపీ ప్రభుత్వం అనుమానిస్తోంది. అందుకే సీఐడీ విచారణ చేస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ అధికారులు గతంలోనే నారాయణతోపాటు పలువురు ఇళ్లలో తనిఖీలు చేశారు ఇప్పుడు నారాయణ కుమార్తె ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, కొండాపూర్, గచ్చిబౌలిలో ఉన్న ఆమె ఇళ్లలో సోదాలు చేస్తున్నారు అధికారుల. అమరావతిలో అసైన్డ్ ల్యాండ్స్ అమ్మకాలు , కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయంటూ 2020లో సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు, నారాయణ పేర్లను కూడా చేర్చారు. ఆ కేసుపై తాజాగా గతేడాది ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. రాజధాని అసైన్డ్‌భూముల వ్యవహారంలో వైసీపీ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు చంద్రబాబు, నారాయణలపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంతోపాటు ఏపీ అసైన్డ్ భూముల చట్టం, ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దర్యాప్తునకు రావాలంటూ నోటీసులు అందజేశారు. దీనిపై కోర్టు స్టే ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలంటే దళితులే ఫిర్యాదు చేయాలి. కానీ థర్డ్ పార్టీ కింద కేసు నమోదు చేశారు. అప్పుడే ఈ అంశంపై దుమారం రేగింది.

# సోము వీర్రాజు ను మార్చాల్సిందే

## ఢిల్లీకి చేరిన కమలంపంచాయితీ

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ బీజేచూడాలనిపీలో ముసలం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ బీజేపీ ముఖ్య నేతలు దాదాపుగా 30 మంది ఢిల్లీలో ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ మురళీధరన్‌తో సమావేశం అయ్యారు. పార్టీలో పరిస్థితులు.. సోము వీర్రాజు, జీవీఎల్ చేస్తున్న నిర్వాకాలపై పూర్తి స్థాయి నివేదిక అందించారు. తక్షణం సోము వీర్రాజును తప్పించాలని.. జీవీఎల్‌ను ఏపీ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా వారు మురళీధరన్‌కు తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ నేతలంతా కొద్ది రోజుల కిందటే విజయవాడలో సమావేశం అవ్వాలనుకున్నారు. కానీ అలా సమావేశం అయితే బాగుండదని.. కావాలంటే అందరూ ఢిల్లీ రావాలని హైకమాండ్ సమాచారం పంపింది. హైకమాండ్ సూచనలతో ఢిల్లీకి వెళ్లిన ఏపీ బీజేపీ ముఖ్య నేతలు.. తాము చెప్పాలనుకున్నదంతా చెప్పారు. ఇప్పటికే పలువురు నేతలు బీజేపీని వదిలి టీడీపీ వైపు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. కన్నా లక్ష్మినారాయణ పార్టీలో చేరిపోయారు. ఆయన వర్గం అంతా టీడీపీలోకి వెళ్లడం ఖాయమే. ఇక ఆయనతో సంబంధం లేకుండా.. బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై అసహనంతో.. మరికొంత మంది తెలుగుదేశం వైపు చూస్తున్నార్న ప్రచారం జరుగుతోంది. కొంత మంది నేతలు ఇప్పటికే చర్చలు జరిపారని కూడా చెబుతున్నారు. ఢిల్లీలో మురళీధరన్‌తో భేటీ అయిన వారిలో రాష్ట్ర బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్యామ్ కిషోర్, టెక్కలి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాస్కర్, కృష్ణాజిల్లా మాజీ అధ్యక్షుడు కుమారస్వామి, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కె.బాజి, బొడ్డు నాగలక్ష్మి, శ్రీనివాసరాజు, శ్రీకాకుళం, ఒంగోలు జిల్లాల మాజీ అధ్యక్షులతోపాటు పలువురు నేతలున్నారు. తాము మొదటి నుంచి బీజేపీ కార్యకర్తలుగా ఉన్నామని.. రాష్ట్రంలో బీజేపీకి ఇలాంటి పరిస్థితిని తాము ఎప్పుడూ చూడలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో చేరిన వారిని కోవర్టులనే ముద్ర వేసి దూరంగా ఉంచారని.. ప్రజాసమస్యలపై పోరాడుతున్న వారిని దూరం పెట్టారని వీరు ఆరోపిస్తున్నారు. బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ మురళీధర్ ను కలిసిన వారిలో లేకపోయినా పురందేశ్వరి, ఆదినారాయణరెడ్డి, వరదాపురం సూరి, కామినేని శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు వంటి వారు అటు సోము వీర్రాజు.. ఇటు జీవీఎల్ నరసింహారావు తీరుపై అసంతృప్తిగా ఉన్నారన్నది బహిరంగ రహస్యమే. అలాగే బీజేపీ జాతీయ కార్యదర్శిగా ఉన్న సత్యకుమార్ కూడా వ్యతిరేకంగా ఉన్నారు. సోము వీర్రాజే వచ్చే ఎన్నికల నాటికి అధ్యక్షుడిగా కొనసాగితే పార్టీ మరింత నష్టపోతుందని వీరంతా ఆందోళన చెందుతున్నారు.

# అందుబాటులోకి కేన్ హార్వెస్టర్

**ఏలూరు:**

చెరకు రైతులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న కూలీల కొరతను అధిగమించేందుకు అత్యాధునిక యంత్రం అందుబాటులోకి వచ్చింది. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న యంత్రాల్లోని సాంకేతిక లోపాలను అధిగమించేలా దీన్ని రూపొందించారు. ఈ యంత్రం కూలీల కొరతవల్ల రైతులు పడుతున్న వెతలకు చెక్ పెట్టడమే కాదు.. కోత వ్యయాన్ని సగానికిపైగా తగ్గిస్తుంది. దేశంలో ప్రధానమైన వాణిజ్యపంటల్లో చెరకు ఒకటి. దేశవ్యాప్తంగా 48.51 లక్షల హెక్టార్లలో సాగవుతోంది. మన రాష్ట్రంలో 55 వేల హెక్టార్లలో చెరకు సాగుచేస్తున్నారు. ఏటా పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులతో పాటు కూలీల కొరత, కొత్తగా పుట్టుకొస్తున్న చీడపీడలు (పసుపు ఆకు, వైరస్ తెగుళ్లు) రైతులను వేధిస్తున్నాయి. సాగుకాలంలో కనీసం 40 రోజులు కూలీల అవసరం తప్పనిసరి. కూలీలు లేనిదే కోత కొయ్యలేని పరిస్థితి నెలకొంది. గిరాకీని బట్టి టన్ను చెరకు నరకడానికి రూ.800 నుంచి రూ.1,200 వరకు డిమాండ్ చేస్తున్నారు. ఇలా ఎకరాకు రూ.24 వేలకు పైగా కూలీల కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. మొత్తం సాగువ్యయంలో 35 శాతంగా నమోదవుతున్న కూలీల ఖర్చు రైతులకు భారంగా మారుతోంది. అయినప్పటికీ సమయానికి కూలీలు దొరక్క రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నో రకాల చెరకు కోత యంత్రాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ వాటిలోని సాంకేతిక లోపాలు చక్కెర రికవరీకి అవరోధంగా ఉంటున్నాయి. దీంతో కోత సమయంలో ఎక్కువమంది రైతులు కూలీలపైనే ఆధార పడుతున్నారు. మేలైన కోత యంత్రాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ వ్యవసాయ ఇంజనీరింగ్ శాస్త్రవేత్తలు చేసిన కృషి ఫలించింది.కోల్హాపూర్‌లో వాడుకలో ఉన్న జైపూర్ వారి సూపర్ కేన్ హార్వెస్టర్‌ను అధ్యయనం చేశారు. కాస్త మార్పులు చేసి మన ప్రాంతానికి, మన రైతులకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ సూపర్ కేన్ హార్వెస్టర్ చెరకును నేలమట్టానికి నరికి చక్కెర కర్మాగారానికి తరలించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పైగా చక్కెర రికవరీకి ఏమాత్రం ఢోకా ఉండదు. ఈ హార్వెస్టర్ కింద, పై భాగాల్లో రెండు కట్టర్ బ్లేడులతో పాటు ఒక డిట్రాషింగ్ యూనిట్ ఉంటాయి. కట్టర్ బ్లేడులను చెరకు పొడవును బట్టి హైడ్రాలిక్ పవర్ సహాయంతో కావాల్సిన ఎత్తుకు సర్దుబాటు చేసుకోవచ్చు.కింద భాగంలో ఉండే కట్టరు బ్లేడు చెరకును నేలమట్టానికి నరికితే పైభాగంలో ఉండే కట్టరు బ్లేడ్ చెరకు మొవ్వను కోస్తుంది. తర్వాత చెరకు గడలు బెల్ట్ సాయంతో డిట్రాషింగ్ యూనిట్‌లోకి వెళతాయి. ఈ యూనిట్‌లో చెరకు గడలకు ఉన్న ఎండుటాకులను తెంచి పూర్తిగా శుభ్రం చేస్తుంది. ఆ తర్వాత యంత్రం వెనుక భాగంలో ఉండే ట్రాలీలోకి పంపుతుంది. ఈ ట్రాలీ నుంచి సూపర్ గ్రబ్బర్ అనే యంత్రం ట్రాక్టర్‌లోకి లోడ్ చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియను పూర్తిగా యంత్రమే చేస్తుంది. ఈ యంత్రం ధర మార్కెట్‌లో రూ.33 లక్షలుగా ఉంది. 75 హెచ్‌పీ ట్రాక్టర్ రూ.13 లక్షలు, సూపర్ గ్రబ్బర్ రూ.4 లక్షలు కలిపి మొత్తం రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. ఈ యంత్రం గంటకు 3?4 టన్నుల చొప్పున రోజుకు 25 టన్నుల చెరకును సునాయాసంగా నరికేస్తుంది. ఎక్కడికైనా ఈజీగా తరలించవచ్చు.ఈ యంత్రం సాయంతో చెరకు నరికేందుకు టన్నుకు రూ.400 చొప్పున వసూలు చేస్తున్నారు. సరాసరి చెరకు దిగుబడి ఎకరాకు 30 టన్నులుగా తీసుకుంటే కూలీలతో నరికితే టన్నుకు రూ.800 చొప్పున రూ.24 వేలు ఖర్చవుతుంది. అదే ఈ యంత్రంతో నరికితే టన్నుకు రూ.400 చొప్పున 30 టన్నులకు రూ.12 వేలకు మించి ఖర్చవదు. అంటే కూలీలతో నరికించే దానికంటే ఖర్చును 50 శాతం వరకు తగ్గిస్తుంది.

# కోర్టుకు చేరిన లేడీ బ్యూరోక్రాట్స్.... ఇష్యూ

**బెంగళూరు :**

కర్ణాటక మహిళా అధికారుల మధ్య రగులుకున్న చిచ్చు ఇప్పుడు కోర్టు ప్రాంగణానికి చేరింది. బాధ్యతలు మరిచి బజారుకెక్కిన మహిళా అధికారుల ఇష్యూని ఇప్పుడు బెంగుళూరు సిటీ సివిల్ కోర్టు హ్యాండిల్ చేస్తోంది. గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రచ్చ రేపుతోన్న కర్నాటక ఐఏఎస్ వర్సెస్ ఐపీఎస్ అధికారుల ఇష్యూ ప్రభుత్వాలకీ అత్యంత కీలకమైన రెండు ప్రధాన రంగాల్లో అలజడి సృష్టించింది. తాజాగా మహిళా అధికారుల కాంట్రవర్సీ కోర్టుమెట్లెక్కింది. దీంతో ఐఏఎస్ అధికారి రోహిణిపై కామెంట్స్ ఆపాలంటూ ఐజీపీ రూపా మౌద్గిల్‌కి కోర్టు సూచించింది.ఐఏఎస్ అధికారిణి రోహిణీ సింధూరికి పరువు నష్టం కలిగించేలా ఎటువంటి వ్యాఖ్యలుగానీ, ఆరోపణలు గానీ చేయరాదంటూ ఐజీపీ రూపాడి. మౌద్గిల్‌కు బెంగుళూరు సిటీ సివిల్ కోర్టు ఆదేశాలు జారీచేసింది. తనపై అనవసర కామెంట్స్‌ను చేయకుండా ఐపీఎస్ అధికారి రూపాని నిరోధించాలని కోరుతూ ఐఏఎస్ అధికారిణి రోహిణి కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ప్రతిస్పందించింది.రోహిణి పర్సనల్ లైఫ్‌ని టార్గెట్ చేసే అసత్యాల ప్రచారాన్ని ఆపాలని, ఆధారరహిత వార్తలు, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ఫొటోలను ప్రచురించకూడదని మీడియాను సైతం బెంగుళూరు 74వ సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. ఇప్పటికే రోహిణిపై చేసిన ఆరోపణలపై వివరణనివ్వాలంటూ కోర్టు రూపా మౌద్గిల్‌కు నోటీసులు జారీచేసింది.

# ఎండలు... కూరల మంటలు

**హైదరాబాద్ :**

ఎండాకాలం ఇంకా రానే రాలేదు.. అప్పుడే.. ఎండలు మండిపోతున్నాయి. గత ఏడాది ఫిబ్రవరితో పోల్చితే ఈ సారి తీవ్రత ఎక్కువగానే ఉంది. ఫిబ్రవరి రెండోవారం చివర్లోనే వేడి పెరిగింది. రానున్న రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే హెచ్చరించారు వాతావరణ నిపుణులు. అసలే ఎండలు మండిపోతుంటే.. మరోవైపు.. పలు వస్తువుల ధరలు కూడా హీటెక్కిస్తున్నాయి. అదీ ఇదీ అని కాదు.. దేశంలో నిత్యావసర సరుకుల ధరలు అడ్డూ, అదుపూ లేకుండా పెరుగుతున్నాయి. వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి. అసలే కరోనా కష్టకాలంలో ప్రజలు అల్లాడుతుంటే, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు వారిపై మరింత భారం మోపుతున్నాయి.గత ఏడాది కిలో కందిపప్పు ధర 90 నుంచి 95 రూపాయల మధ్య ఉండేది . ఇప్పుడు మార్కెట్ లో 125 నుంచి 150 రూపాయల పైమాటే. ఆనాడు బియ్యం ధర కిలో రూ.30-35 మధ్య ఉంటె అదే ఇప్పుడు రూ.45-నుంచి 55 రూపాయలకు చేరింది ! టమాటా 10 నుంచి 20 రూపాయలు ఇప్పుడు 30 నుంచి 40 రూపాయలు పలుకుతోంది. వంట నూనె సైతం 170 రూపాయల పైమాటే?!!! వంట నూనెల దగ్గర్నుంచి సబ్బుల వరకూ మనం రోజువారీ ఉపయోగించే సరుకు ఏదైనా సరే వాటి ధర కొండెక్కి కూర్చున్నది. ఇవి వేగంగా పెరగడమేకాదు, మునుపెన్నడూ చూడని స్థాయికి చేరిపోతున్నాయి. భరించలేని స్థాయికి చేరడంతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. మార్కెట్‌లో ఏది ముట్టుకున్నా మండుతోంది. నిత్యావసరాలు, నూనె ధరలు కూడా బాగా పెరిగాయి. దీంతో ఇతర ఖర్చులు తగ్గించుకొని, తక్కువ మొత్తంలో సరుకులు కొనుక్కొని సర్దుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గృహిణులుప్రస్తుతం రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నాయి. చాలా చోట్ల గరిష్ట ఉష్ణోగ్రత సగటు కంటే 3-5 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతోంది. గత ఏడాది కూడా ఫిబ్రవరి- మార్చిలో ఉష్ణోగ్రతలు పెరగడంతో.. గోధమల ఉత్పత్తి తగ్గింది. గతేడాది ఫిబ్రవరిలో? 111.3 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తిని? ప్రభుత్వం అంచనా వేయగా.. వాస్తవ ఉత్పత్తి 107.7 మిలియన్ టన్నులకు తగ్గింది. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం.. 112.1 మిలియన్ టన్నుల గోధుమలను ఉత్పత్తి చేస్తుందని అంచనా వేసింది. అయితే.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఉత్పత్తి తగ్గవచ్చు.. దీంతో.. రాబోయే రోజుల్లో గోధుమల ధర పెరిగే అవకాశం కనిపిస్తోంది.ఇక పాల ఉత్పత్తుల ధరలు కూడా.. మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు ఆర్థిక నిపుణులు. పాల పరిశ్రమలు పాల ధరలను పెంచాలనే ఆలోచనతో ఉన్నాయి. ఈ నెలలోనే.. దేశంలోనే అతిపెద్ద పాల విక్రయ సంస్థ అమూల్ పాల ధరలు మరోసారి పెరిగాయి. పాల ధరల పెరుగుదల కారణంగా, పాల ఉత్పత్తులు కూడా ఖరీదైనవిగా మారుతాయి. జనవరిలో నెయ్యి ధర 18 శాతం పెరిగింది. ఐస్ క్రీమ్, బేబీ ఫుడ్ కూడా 10 శాతం కంటే ఎక్కువ ధరలు పెరిగాయి. పశుగ్రాసం ధరలు పెరడంతోనే.. పాల ఉత్పత్తులపై ఎఫెక్ట్ పడిందని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు .ఎండాకాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు.. పలు వస్తువుల ధరలకు కూడా రెక్కలు రానున్నాయి. ప్యాక్డ్ ఫుడ్, రిఫ్రిజిరేటర్, ఏసీతో పాటు.. దిగుమతి చేసుకున్న బట్టలు వంటి అనేక వినియోగ వస్తువుల ధరలలో.. 3-10% పెరుగుదల అంచనా వేస్తున్నారు. ఇలా అన్ని ఉత్పత్తులపై పెరిగిన ఉత్పత్తి వ్యయాన్ని కస్టమర్ల నుంచి రికవరీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయి కంపెనీలు. ఒకటి, రెండు నెలల్లో పలు ఉత్పత్తుల ధరలలో పెరుగుదల ఉండవచ్చని అంచనా వేస్తున్నారు ఆర్థిక నిపుణులు.రూపాయి బలహీనత కారణంగా? ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులు.. కంపెనీలకు ఖరీదైనవిగా మారాయి. దాని కారణంగా ఖర్చు పెరిగింది. దీంతో.. దిగుమతి చేసుకుంటున్న వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు నానాటికీ పెరిగిపోతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, కూరగాయల రేట్లు, రవాణా చార్జీలు పెరగడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సామన్యులు.. పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారుహైదరాబాద్ లోని హోల్ సేల్ మార్కెట్ గా పేరుగాంచిన అఫ్జల్ గంజ్ , బేగంబజార్ , మలక్ పెట్ లాంటి ఏరియాల్లో వ్యాపారాలు గిరాకీ లేక దిగాలు చెందుతున్నారు వ్యాపారస్తులు. మార్కెట్ లో నిత్యావసర వస్తువుల ధరలు 15 నుంచి 20 శాతం పెరిగాయని అంటున్నారు. బియ్యం, పప్పు , నూనెలు ధరలు గత ఏడాదితో పోలిస్తే పెరిగాయని కనీస లాభం లేకుండా వ్యాపారం ఎలా చేయాలని ప్రశ్నిస్తున్నారు. చాల తక్కువ మార్జిన్ తో వ్యాపారం చేసే మాకు మాల్స్ రావడంతో విపరీత పోతే ఏర్పడిందని అంటున్నారు.పెద్ద పెద్ద మాల్స్ నిర్వహించే సంస్థలు? రైతులను తమ అధీనంలో ఉంచుకుని ధరలను నిర్ణయిస్తున్నాయని, వారిపై ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని మరికొందరు డిమాండ్ చేస్తున్నారు. ఇతర ఖర్చుల్లో కోత పెట్టుకోవడంతో పాటు.. పొదుపునూ తగ్గించాల్సి వస్తున్నది. ధరలు పెరుగుతున్న వేగాన్ని చూపించే ద్రవ్యోల్బణం రేటు గరిష్ఠ స్థాయికి చేరగా, రిటైల్ స్థాయిలో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కమొడిటీ ధరలు పెరగడం, లేబర్ మార్కెట్‌లో నెలకొన్న ఒత్తిడులే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని నిపుణులు చెప్తున్నారు.

# నామినేటెడ్ పోస్టులపై దృష్టి

**హైదరాబాద్ :**

నామినేటెడ్ పోస్టుల భర్తీపై సీఎం కేసీఆర్ దృష్టిపెట్టారు. ఖాళీగా ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లను నియమించేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇందు కోసం ఇప్పటికే అన్ని శాఖల నుంచి ఇందుకు సంబంధించిన జాబితాను తెప్పించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పార్టీలో ఇంత వరకూ ఎలాంటి పదవీ దక్కని వారెంతమంది, ఒక్క సారి పదవి దక్కిన వారెవరు.. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో అర్హతలుండీ పార్టీ టికెట్ దక్కే చాన్స్ లేని వారెవరు వంటి వవరాలన్నిటినీ క్రోడీకరించుకుని కేసీఆర్ నామినేటెడ్ పోస్టుల పందేరానికి రెడీ అవుతున్నట్లు చెబుతున్నారు. ఇంతవరకు ఏ పదవి రాని లీడర్లు ఎవరెవరున్నారు?ఇప్పటికే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయమై మంత్రులతో కేసీఆర్ చర్చించినట్లు కూడా చెబుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నామినేటెడ్ పోస్టుల పందేరం ఉంటుందన్న చర్చ జరుగుతోంది. అయితే ఇప్పటి పరిస్థితుల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీకి కేసీఆర్ నిర్ణయించుకోవడమంటే అసమ్మతి తేనెతుట్టెను కదిపినట్లే అవుతుందన్న ఆందోళన పార్టీ నేతల్లో వ్యక్త మౌతోంది. చాలా ఏళ్లుగా వందలాది మంది బీఆర్ఎస్ నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో ఎన్నికల సంవత్సరంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పార్టీలో అసమ్మతి పెరిగేందుకు దోహదపడే అవకాశాలే మెండుగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పటి వరకూ కేసీఆర్ సీరియస్ గా నామినేటెడ్ పోస్టుల భర్తీపై దృష్టి పెట్టలేదు. అడపాదడపా ఒక్కో కార్పొరేషన్ కు చైర్మన్ లనో డైరక్టర్లనో ప్రకటిస్తూ వచ్చారు.ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కూడా నామినేటెడ్ పోస్టల భర్తీ చేపట్టకపోతే కేడర్ కు, నేతలకు తప్పుడు సంకేతాలు వెళతాయన్న వాదన ఉన్నప్పటికీ.. ఎన్నికల వేళ పదవుల పందేరానికి శ్రీకారం చుడితే.. దక్కిన వారిలో అసమ్మతి భగ్గుమనడం ఖాయమన్న ఆందోళన కూడా వ్యక్తమౌతోంది. ఎది ఏమైనా ఎన్నికల సమాయత్తం కోసం పార్టీ కార్యక్రమాలు చేపట్టకుండా స్తంబ్ధంగా ఉన్న కేసీఆర్ నామినేటెడ్ పోస్టల భర్తీతో ఎన్నికలకు సిద్ధం కావడంపై పార్టీ శ్రేణుల్లో సందేహాలు కూడా వ్యక్తమౌతున్నాయి. ముందు ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసేందుకు పార్టీ నేతలనూ, శ్రేణులను జనంలోకి పంపే కార్యక్రమాలకు శ్రీకారం చుడితే మేలు జరుగుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# మద్యం కేసుతో కవిత ఉక్కిరిబిక్కిరి

**హైదరాబాద్:**

ఢిల్లీ మద్యం కుంభకోణంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐలు ఏకకాలంలో దూకుడు పెంచాయి. రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత ఉన్న ఈ కుంభకోణం కేసులో ఏ క్షణంలో ఎలాంటి పరిణామం సంభవిస్తుందా అన్న ఉత్కంఠ సామాన్యులలోనే కాదు.. రాజకీయ వర్గాలలో సైతం నెలకొంది. ఇప్పటికే ఈ కుంభకోణంలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు విచారణకు రావాల్సిందిగా సీబీఐ నోటీసులు జారీ చేసింది.ఈ నెల 26న సీబీఐ ఢిల్లీ డెప్యూటీ సీఎం సీబీఐ విచారణకు హాజరు కానున్నారు. మరో వైపు ఇదే కేసులో తెలంగాణ సీఎం కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కవితను ఇప్పటికే సీబీఐ ఒకసారి విచారించింది. ఇంకో వైపు ఆమె వ్యక్తిగత ఆడిటర్ బుచ్చిబాబును ఈడీ విచారించనుంది. ఇందు కోసం ఈడీ కోర్టు అనుమతి కూడా పొందింది. ఈ నెల 8న బుచ్చిబాబును సీబీఐ అరెస్టు చేసి మూడు రోజులు కస్టడీలోకి తీసుకుని విచారించిన సంగతి తెలిసిందే. ఆ విచారణలో సీబీఐ కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శరత్చంద్రరెడ్డిల



ఆధ్వర్యంలో నడుస్తున్న సౌత్ గ్రూప్ కు సంబంధించి బుచ్చిబాబును ప్రశ్నలతో సీబీఐ ఉక్కిరిబిక్కిరి చేసింది.ఇప్పుడు ఇదే కేసులో బుచ్చిబాబును ఈడీ విచారణ చేయనుంది. ఈడీ, సీబీఐలు రెండూ తమ దర్యాప్తులో ప్రధానంగా కాన్ సన్ ట్రేట్ చేస్తున్న సౌత్ గ్రూప్ లో కల్వకుంట్ల కవిత పాత్ర కీలకం అని ఇప్పటికే ఈడీ తన చార్జిషీట్ లో పేర్కొన్న సంగతి విదితమే. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆమెకు ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే అంశంపై ఆమె మాజీ ఆడిటర్ బుచ్చిబాబును ఈడీ ప్రశ్నించే అవకాశాలే మెండుగా ఉన్నాయని అంటున్నారు. అంతే కాకుండా ఇదే కుంభకోణంలో కీలకంగా వ్యవహరించిన రాబిన్ డిస్టలరీస్ కు కూడా బుచ్చిబాగు గతంలో ఆడిటర్ గా పని చేశారు. ఇదే డిస్టిల్లరీస్ డైరెక్టర్ అరుణ్ రామచంద్రన్ పిళ్లయ్ ఢిల్లీ ఎక్సయిజ్ పాలసీ గురించి కవితతో చర్చించినట్టు ఈడీ చార్జిషీట్‌లో పేర్కొన్న సంగతి విదితమే. ఈడీ ఇప్పటికే తన చార్జిషీట్ లో కవితకు ఈ కుంభకోణంలో ప్రమేయం ఉందంటూ పలు అంశాలను ప్రస్తావించింది. హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఢిల్లీ ఎక్సయిజ్ పాలసీపై 2021 మేలో హైదరాబాద్ లోని కవిత నివాసంలో జరిగిన ఆ సమావేశంలో బుచ్చిబాబు కూడా పాల్గొన్నట్లు ఈడీ ఆరోపించింది. మద్యం కుంభకోణంలో కీలకమైన పాత్ర సౌత్ గ్రూపుదేనని అనుమానిస్తున్న ఈడీ.. ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవను అరెస్టు చేసిన సంగతి విదితమే.

# ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు

**కమాన్ పూర్**

మాజీ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం రామగిరి మండల కేంద్రంలోని స్థానిక శ్రీపాద ఐ.ఎన్.టి.యు.సి. భవన్లో ఘనంగా నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ దివంగత మాజీ స్పీకర్ శ్రీపాద రావు సేవలను మననం చేసుకుంటూ శ్రీధర్ బాబు చేసిన అభివృద్ధిని వివరిస్తూ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ,మండల బిసి సెల్ అధ్యక్షులు బండారు సదానందం,ఎస్సి సెల్ అధ్యక్షులు కండే పోచం,ఓసిపి2 ఫిట్ సెక్రెటరీ ఉయ్యాల కుమారస్వామి గౌడ్, మండల నాయకులు కుక్క శంకర్,రాం నారాయణ,బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్,నాయకులు ,కందుకూరి శ్యామ్,రంగం దశరథం,కట్ట కిరణ్,గుర్రాల కుమార్,దాసరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## గుంటూరులో రియల్ గ్యాంగ్ మూవీ

**గుంటూరు:**

గుంటూరులో గ్యాంగ్ మూవీ సీన్ రిపీట్ అయింది. ఆ చిత్రంలో లాగే ఐటీ అధికారులమంటూ ఓ మహిళను బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బును ఎత్తుకెళ్లారు దుండగులు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుంటూరులోని ప్రగతినగర్‌లో ఐటీ గ్యాంగ్ దోపిడీ వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఐటీ అధికారులం అని చెప్పి మారుమూల ప్రాంతంలో ఓ మహిళ ఇంట్లో 50 లక్షలు నగదు, 50 సవర్ల బంగారం దోచుకెళ్లారు. ఇంట్లో ఉన్న మహిళకు గన్ చూపించి బెదిరించారు. ఈ నేపథ్యంలో భయంతో ఆ మహిళ వారికి నగదుతో పాటు నగలు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇంట్లో ఉన్న సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌ను కూడా దుండగులు తీసుకుపోయారు. గుంటూరులోని కొందరు వ్యక్తులకు కళ్యాణి అనే మహిళా బినామీగా ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇంట్లో డబ్బులు, నగలు ఎందుకు ఉన్నాయని అనుమానిస్తున్నారు. ఇంట్లో డబ్బు ఉందని తెలిసిన వారే ఈ దోపిడీకి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు క్లూస్ టీమ్‌తో పాటు మరో మూడు బృందాలు రంగంలోకి దిగాయి. ఈ డబ్బు ఎవరిదనే కోణంలో కూడా విచారణ చేపట్టినట్లు వివరించారు.

## కొండగట్టు ఆలయంలో చోరీ

**జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని సుప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఈ ఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. దొంగలు విగ్రహాలను అపహరించుకుని వెళ్లారు. మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో దొంగలు రెండు విగ్రహాలను ఎత్తుకెళ్లారు.ప్రధాన ఆలయం తాళాలు పగులగొట్టి స్వామి వారి వెండి మకర తోరణంతో పాటు పలు వెండి వస్తువులు అపహరించుకొని వెళ్లినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ ప్రారంభించారు. ఆలయంలోకి భక్తులతోపాటు ఎవరినీ పోలీసులు అనుమతించడం లేదు..

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మేనల్లుడు మృతి

**రంగారెడ్డి**

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మేనల్లుడు జీవన్ రెడ్డి (51) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. సైదాబాద్లోని వినయ్నగర్ కాలనీలో ఉంటున్న జీవన్‌రెడ్డి సాయంత్రం ఇంట్లో ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. కుటుంబసభ్యులు ఆయనను కంచన్బాగ్లోని డీఆర్డీఓ అపోలో ఆస్పత్రికి తీసుకెళ్లగా..పరీక్షించిన డాక్టర్లు అప్పటికే  తి చెందినట్లు నిర్ధారించారు. జీవన్‌రెడ్డికి భార్య ఉమా, ఇద్దరు కుమారులున్నారు. కిషన్‌రెడ్డి పెద్దక్క లక్ష్మి-నర్సింహారెడ్డి దంపతుల కుమారుడైన జీవన్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఆకుల మైలారం. జీవన్‌రెడ్డి మృతి విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రాణాలు కాపాడిన పోలీసు

**రంగారెడ్డి**




రాజేంద్రనగర్ లో ఒక ట్రాఫిక్ కానిస్టుబుల్ ఒక ప్రాణాన్ని కాపాడాడు.ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న బాలాజీ అనే వ్యక్తికి గుండెపోటు వచ్చింది. బాలాజీ ఎల్బీనగర్ నుంచి ఆరంగర్ వైపు ప్రయాణిస్తున్నాడు. ఆరంగర్ చౌరస్తాలో దిగగానే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. విషయాన్ని అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్ గమనించాడు. వెంటనే బాలాజీ ఛాతీపై గట్టిగా ప్రెస్ చేసి అతడి ప్రాణాన్ని కాపాడాడు. కొంచెం తేరుకున్న బాలాజీని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## యాదాద్రిలో గవర్నర్ ప్రత్యేక పూజలు

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపట్టిన వటపత్రశాయి అలంకార సేవ ఊరేగింపులో గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ పాల్గొన్నారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు వున్నారు..

## కత్తితో యువకుడి హల్ చల్

**అనకాపల్లి**

అనకాపల్లి జిల్లా కసింకోట మండలం బయ్యవరంలో కాలేజీ బస్సు వద్ద లవర్ కోసం ఓ యువకుడు కత్తితో హల్చల్ చేసాడు. ప్రైవేట్ కాలేజీ బస్సులో ఉన్న తన లవర్ ను కిందికి దించాలంటూ బస్సుకు బైక్ అడ్డంగా పెట్టి కత్తితో డ్రైవర్ని బెదిరించాడు. దాంతో డ్రైవర్ కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు కసికోట మండలం తేగాడ గ్రామానికి చెందిన గడసాల శివ సాయి అనే యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు కు తరలించారు.

# అచ్చెన్న వర్సెస్ వల్లభనేని

**విజయవాడ :**

టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ లేఖపై ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పందించారు. తీవ్ర స్థాయిలో కామెంట్లు చేశారు. చంద్రబాబుకు అధికారం దక్కలేదని, తన కుల పత్రికలు బాధలో ఉన్నాయని విమర్శించారు. ఆవేశంతో కావాలనే గోబెల్ ప్రచారం చేస్తున్నాయంటూ వంశీ దుయ్యబట్టారు. చేతకానోడు రాసే ఉత్తరాలతో ఉపయోగం లేదంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పార్టీ లేదు బొక్కా లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అచ్చెన్నాయుడు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని.. ఓ మహిళా ఆఫీసర్ తోనే అసభ్యంగా ప్రవర్తించిన అతను చంద్రబాబు కాళ్లు పట్టుకున్నారని చెప్పారు వంశీ. అచ్చెన్నాయుడు తన గురించి మాట్లాడితే.. అతని చిట్టా విప్పుతానంటూ వల్లభనేని వంశీ సవాల్ విసిరారు. చంద్రబాబు డబ్బు కోసం పదవుల అమ్ముకున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం జగన్ అని అందుకే బీసీలకు పదవుల్లో సముచిత స్థానం కల్పించారని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ పై కూడా కామెంట్లు.. టీడీపీ లీడర్లు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని ఎక్కడ జూనియర్ ఎన్టీఆర్ వస్తారో అన్న భయం వారిలో ఉందన్నారు వంశీ. అమిత్ షా జూనియర్ ఎన్టీఆర్‌తో సమావేశం అయ్యారని.. కానీ చంద్రబాబుకు మాత్రం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని వంశీ చెబుతున్నారు. అయితే ఇవన్నీ గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం కాదు.. కానీ ఉద్దేశపూర్వంగానే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావనను మీడియా ఇంటర్వ్యూల్లో తీసుకు వస్తున్నారని టీడీపీ ఆరోపిస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఆయనకు భుజం కాస్తామని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రకటించడం సంచలనంగా మారుతోంది. వైఎస్ఆర్‌సీపీలో ఉండి.. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఆయనకు భుజం కాస్తామని చెప్పడం అంటే.. ప్రస్తుతం ఉన్న పార్టీపై పెద్దగా ఆసక్తిగా లేరని పరోక్షంగా చెప్పడమేనని అంటున్నారు. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన వల్లభనేని వంశీ పదే పదే ఎందుకు తెస్తున్నారన్న సందేహాలు కూడా వస్తున్నాయి. గతంలో జూనియర్ ఎన్టీఆర్‌తో వల్లభనేని వంశీ, కొడాలి నాని నిర్మాతలుగా సినిమాలు తీశారు.కానీ ఇప్పుడు ఆ సంబంధాలు ఉన్నాయా లేవా అన్నదానిపై స్పష్టత లేదు. ఈ మధ్య కాలంలో పరస్పరం ఎదురుపడినట్లుగా కూడా వార్తలు రాలేదు. దీంతో వల్లభనేని వంశీ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.వాస్తవానికి వల్లభనేని వంశీ, కొడాలి నాని ఇద్దరూ జూనియర్ ఎన్టీఆర్ సిఫార్సుతోనే టీడీపీలో టిక్కెట్లు ఇప్పించుకుని ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ముందుగా కొడాలి నాని పార్టీ మారారు. చాలా కాలం పాటు టీడీపీకి విధేయంగానే ఉండి.. గత ఎన్నికల్లో టీడీపీ పరాజయం పాలైన తర్వాత వంశీ పార్టీ మారారు. అప్పట్నుంచి టీడీపీపై.. చంద్రబాబుపై ఆయన కుటుంబంపై దారుణ విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు టీడీపీ ఆఫీసుపైనా దాడి చేయించారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు గన్నవరం టికెట్ కోసం ప్రయత్నిస్తున్న పట్టాభీ... ఇదంతా చేస్తున్నారని వైసీపీ ప్రచారం చేస్తోంది. వంశీపై పోటీ చేసేందుకు తనకు ఎవరూ పోటీ ఉండకూదన్న ఉద్దేశంతో తీవ్ర విమర్శలు చేస్తున్నారని ఆరోపిస్తోంది. అందులో భాగంగానే టీడీపీ ఆఫీస్‌పై దాడి డ్రామా ఆడారని అంటున్నారు.

# విశాఖ టీడీపీలో రాజకీయ సెగలు..

**విశాఖపట్టణం:**

గత అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ నార్త్ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాస్ గెలిస్తే.. నర్సీపట్నంలో ఓడిపోయారు అయ్యన్న పాత్రుడు. ఎమ్మెల్యేగా గెలిచిన గంటా రాజకీయ పరిస్థితుల వల్ల మూడున్నరేళ్లుగా టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉండిపోయారు. అసలు టీడీపీలో ఉంటారో లేదో అన్నట్టుగా అనేక ప్రచారాలు జరిగాయి. ఇదే సమయంలో అయ్యన్నపాత్రుడు మాత్రం టీడీపీ స్వరం గట్టిగానే వినిపించారు. అవకాశం వస్తే అధికారపార్టీపై ఒంటికాలిపై లేచి రాజకీయ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ఇంకా ఎదుర్కొంటున్నారు కూడా. ఇంతలో ఏమైందో ఏమో టీడీపీలో మళ్లీ గట్టిగా సౌండ్ చేస్తున్నారు గంటా. పనిలో పనిగా పార్టీలో తనకు శత్రువుగా ఉన్న అయ్యన్న విషయంలోనూ కొత్త ఎత్తుగడలు వేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అదే టీడీపీలో లేటెస్ట్ హాట్ టాపిక్.ఆ మధ్య గంటా టీడీపీకి అనుకూలంగా కామెంట్స్ చేయడంతో.. గట్టిగానే కౌంటర్ ఇచ్చారు అయ్యన్న. ఎన్టీఆర్ వర్ధంతి రోజున టీడీపీ యువనేతను ఆకాశానికెత్తేయడమే కాదు.. తాను టీడీపీలోనే ఉండిపోతానని చెప్పేశారు గంటా. ఎన్నికలైనప్పటి నుంచీ టీడీపీకి దూరంగా ఉన్న గంటా.. ఎన్నికల టైమ్‌లో మళ్లీ లైమ్ లైట్లోకి రావాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు అయ్యన్న. ఎవడండీ గంటా? లక్షల్లో వాడొక్కడు..! లక్షల్లో నేనొక్కడిని?!! గంటా ఏమైనా పెద్ద నాయకుడా..? లేక ప్రధానా..? అని అయ్యన్న ప్రశ్నల వర్షం కురిపించారు కూడా. “పార్టీలో అందరూ రావాలి, పని చేయాలి.. అంతేకాని పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బొరియల్లో దాక్కుని.. ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ బయటకు రావడం సరికాదు” అని గంటాకు చురకలు వేశారు అయ్యన్నపాత్రుడు.ఈ మాటలు గట్టిగా గుచ్చుకున్నాయో ఏమో.. గంటా వర్గం కొత్త ఎత్తుగడ వేసినట్టు టాక్. అయ్యన్నను టీడీపీ పెద్దలు కట్టడి చేశారని ప్రచారం చేస్తున్నారట. గంటా విషయంలో ఏం మాట్లాడొద్దు.. అందువల్ల పార్టీ కూడా డ్యామేజీ అవుతోందని అధిష్ఠానం అయ్యన్నకు చెప్పిందని.. ఇకపై నోరు విప్పొద్దు అని కట్టడి చేసిందనేది గంటా వర్గం వాదన. అయ్యన్నపాత్రుడి తీరు చూసిన వాళ్లు మాత్రం గంటా వర్గం ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నారు. దూకుడు స్వభావం కలిగిన అయ్యన్నను కట్టడి చేసే సాహసం అధిష్ఠానం చేస్తుందా? అది సాధ్యమయ్యే పనేనా? పార్టీ చెప్పిందని అయ్యన్న కామ్‌గా ఉండగలరా? అని ప్రశ్నిస్తున్నారట. మూడేళ్లుగా ఈ ప్రాంతంలో టీడీపీ కోసం పనిచేసింది.. కేసులతో ఇబ్బంది పడింది ఎవరో అధిష్ఠానానికి తెలియదా అని నిలదీస్తున్నారట. టీడీపీలో మళ్లీ ప్రాధాన్యం దక్కించుకోవాలనే వ్యూహంలో భాగంగానే గంటా వర్గం ఈ పాచిక విసిరిందనేవాళ్లూ ఉన్నారు. గంటా శిబిరం నుంచి ఎలాంటి ప్రకటన వచ్చినా సత్రున రియాక్ట్ అయ్యే అయ్యన్న పాత్రుడు.. తాజా ప్రచారంపై ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ఈ అంశంపై అయ్యన్న స్పందిస్తే మాత్రం ఇద్దరు మాజీ మంత్రుల మధ్య మళ్లీ మంట రేగినట్టే. మొత్తానికి అయ్యన్న మెడలో గంట కట్టే ఈ ఎపిసోడ్ ఎలాంటి మలుపు తీసుకుంటుందో అనే ఆసక్తి తెలుగు తమ్ముళ్లలో నెలకొంది.

# వచ్చే ఏడాది డిగ్రీకి కొత్త సిలబస్

**హైదరాబాద్ :**



తెలంగాణలో డిగ్రీ విద్య స్వరూపం పూర్తిగా మారనుంది. నాణ్యమైన విద్య, ఉద ౨ అనుగుణంగా డిగ్రీ పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేయనున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొపెసర్ లింబాద్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ బేగంపేట్ లోని సెస్‌లో “అత్యుత్తమ పాఠ్యప్రణాళిక అభివృద్ధి” కోసం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసిన రెండురోజుల సదస్సు ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు. దక్షిణ భారత బ్రిటీష్ కౌన్సిల్, యూకేలోని బంగోర్, అబిరిస్టిత్ విశ్వవిద్యాలయాలు, హైదరాబాద్‌లోని ఆర్థిక, సామాజిక అధ్యయన కేంద్రం ‘సెస్’ తో కలిసి తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈ రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తోంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి తొలి రోజు ప్రారంభోపన్యాసం చేశారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల పరిధిలో వాణిజ్యశాస్త్రం, ఆర్థికశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం విభాగాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి నూతన పాఠ్య ప్రణాళిక అమల్లోకి రానుందని ఆయన ప్రకటించారు. స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు రూపొందించేందుకు విద్యా మండలి కృషి చేస్తోందన్నారు. ఈ ప్రక్రియలో విదేశీ విశ్వవిద్యాలయాల తోడ్పాటు ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. సరికొత్త విధానాలను ముందుకు తీసుకెళ్ల డంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహకారం చేస్తుందన్నారు.బట్టి విధానంతో పరీక్షలు రాయడం వల్ల ఉపయోగం ఉండదని కాలేజీ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. చదువు తర్వాత విద్యార్థులు తేలికగా ఉపాధిపొందేలా విద్యా విధానం ఉండాలని పేర్కొన్నారు. డిగ్రీలు వాస్తవ విజ్ఞానానికి కొలమానం కావడంలేదని, ప్రస్తుత పరీక్ష విధానం విద్యార్థుల్లో దాగిఉన్న అసలైన ప్రతిభను వెలికి తీయడం లేదన్నారు. విద్యార్థుల్లో అనలిటికల్, క్రిటికల్ ఆలోచన విధానం కొరవడిందని, దీనివల్ల ప్రాక్టికల్ నాలెడ్జ్ కొరవడుతోందని చెప్పారు. మారుతున్న కాలానికి పోటీ పడలేకపోతున్నారని తెలిపారు. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పదునుపెడితే విభిన్న కోణంలో ఆలోచన విధానం మెరుగుపడుతుందని చెప్పారు. ఆ దిశగా బోధన విధానాన్ని మార్పులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.యూఎస్, యూకే వంటి అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా రాష్ట్ర ఉన్నత విద్యలో మార్పులు మంచి పరిణామమని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పేర్కొన్నారు. నైపుణ్యవంతమైన విద్యను యూజీ స్థాయి నుంచి అందించగలమన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇలాంటి వర్క్‌షాప్‌లతో సామాజిక విశ్లేషాత్మక విద్యకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచనాత్మక విద్యాబోధన దిశగా సాగుతున్న ప్రయత్నానికి అన్ని విధాల సహకరిస్తామని ఆమె పేర్కొన్నారు.

## రోడ్డెక్కిన టీచర్లు

**జంగారెడ్డిగూడెం**

సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు రోడ్డెక్కారు. నాలుగు దశల ఉద్యమంలో భాగంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలం టూ నినాదాలు చేశారు. ఈ సందర్భం గా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి రెడ్డి దొర మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిం చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి యువి నరసింహారా జు , ఉపాధ్యక్షులు జె సోమేశ్వర శాస్త్రి , రాష్ట్ర కౌన్సిలర్ పివిఆర్ రాజ్యలక్ష్మి , నాయకులు కే నాగేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్ర....

ఎఐసిసి మరియు టిపిసిసి పిలుపుమేరకు భారత్ జోడో యాత్రకు అనుసంధానంగా ఆత్సే హాత్ జూడో యాత్ర లో భాగంగా మండల అధ్యక్షుడు బాకం మల్లేష్ అధ్యక్షతన బెల్లంపల్లి మండల కేంద్రంలోని భరత్ కాలనీ సోమగూడెం లో కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద ఉపసర్పంచ్ ఆరెపల్లి ప్రవీణ్ జెండా ఎగురవేశారు అనంతర సోమగూడెం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వివరిస్తూ ముందుకుసాగడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాలా మందికి పింఛన్లు రావడం లేదని త్రాగు నీరు మరియు కరెంట్ రోడ్డు సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ తో మరియు 104,108,ఫీజు రీయంబర్స్మెంట్ తో సంతోషకరంగా ఉన్నామని అక్కడున్న ప్రజలు చెపుతూ అలాగే ఇప్పుడు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని మోదీ పాలనలో వంట గ్యాస్ ధర లతోపాటు డీజిల్ పెట్రోల్ ధరలు కూడా విపరీతంగా పెరిగినమని పేద ప్రజలు బతకడమే చాలా కష్టంగా ఉందని కొత్త రేషన్ వచ్చిన వారికి ఆరోగ్యశ్రీ వర్తిస్తలేదని కాంగ్రెస్ హయాంలో తెల్ల రేషన్ కార్డులపై తొమ్మిది రకాల వస్తువులు వచ్చేవని ఇప్పుడున్న బిజెపి టీఆర్ఎస్ టీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఏం న్యాయం చేయడం లేదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షుడు వేముల కృష్ణ,మాజి అధ్యక్షుడు సిద్ధం తిరుపతి, చిలుముల శంకర్,రొడ్డ శారద,బండి ప్రభాకర్,ముడిమడుగుల మహేందర్,తొంగల మల్లేష్,నాతరి స్వామి,ఆదర్శ్ వర్ధన్,గోలేటి స్వామి, పార్వతి మల్లేష్, పాల్గొన్నారు

## వైభవంగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు

**యాదాద్రి భువనగిరి**

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనులవిందుగా కొనసాగుతున్నాయి...బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా వివిధ అవతారాలలో అలంకార సేవలో ఉదయం,సాయంత్రం సేవపై ఊరేగిస్తున్నారు...4వరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని వటపత్రశాయి అలంకారంలో వజ్రవైడూర్యాలు,వివిధ రకాల పుష్పాలతో,వటపత్రాలతో నయనమనోహరంగా,ముగ్ధమనోహరంగా అలంకరించి వేదమంత్రాలు,వేదపారాయణ లు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఆలయ తిరు వీధుల్లో సేవపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకులపై స్వామి పవళించి తల్లి గర్భంలోని లోకములున్నంటికి పాదారవిందము చేత నోటి ద్వారా అమృతము అందిస్తూ కాపాడిన శ్రీమన్నారాయణ తత్త్వము గోచరిస్తుందని వటపత్రశాయి అలంకార విశిష్టత తెలియజేశారు ఆలయ అర్చకులు......అలాగే 27వ తేదీన ఎదుర్కోలు,28న తిరుకల్యాణం,01రథోత్సవం నిర్వహించనున్నారు.

## చంద్రబాబుది విషప్రచారం

**కాకినాడ**

టీడీపీ, ఎల్లో మీడియాపై మాజీ మంత్రి కన్నబాబు సీరియస్ కామెంట్స్ చేశారు. విష ప్రచారమే అజెండాగా ఎల్లోమీడియా పనిచేస్తోందన్నారు. గన్నవరంలో పథకం ప్రకారమే పట్టాభి డ్రామా క్రియేట్ చేశాడని ఘాటు విమర్శలు చేశారు. ఎల్లోమీడియా రోజురోజుకూ దిగజారుతోంది. చంద్రబాబు కోసమే ఎల్లో మీడియా పనిచేస్తోంది. చంద్రబాబు చెప్పినట్లు బరితెగించి విష ప్రచారం చేస్తున్నారు. గన్నవరంలో పట్టాభి డ్రామా క్రియేట్ చేశాడు. ఈనాడులో తప్పుడు ఫొటోలు వేసి దుష్ప్రచారం చేశారు. పట్టాభిని కొట్టారంటూ అబద్ధపు రాతలు రాశారు. తప్పుడు వార్తలు రాసి సవరణ మాత్రం సింగిల్ కాలమ్‌లో వేశారు. ఇవి ఎల్లో మీడియాలో రోజులు కావు.. సోషల్ మీడియా రోజులు అని అన్నారు.జాకీలు పెట్టి లేపినా లేవలేని పరిస్థితి టీడీపీది. ఈనాడు చంద్రబాబు కరపత్రిక అని మరోసారి రుజువైంది. పట్టాభిని ఎవరూ కొట్టలేదని వైద్యులే ధృవీకరించారు. ఈనాడు విషపురాతలను చూసి జనం నవ్వుకుంటున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అధిక భాగం కేటాయించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవానికి తెరతీశారు. దేశంలో ఎవరూ చేయని సాహసం సీఎం జగన్ చేశారు. కరోనా వంటి కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆగలేదు. ప్రజల దృష్టి మరల్చేందుకే ప్రభుత్వంపై ఈనాడు కుట్ర చేస్తోంది. అభ్యర్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితిలో టీడీపీ ఉందఉందని అన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ

**హైదరాబాద్ :**

అసెంబ్లీ ఎన్నికలు ఈసారి రసవత్తరంగా మారే అవకాశం కల్పిస్తోంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇప్పటికే 2014 (టీడీపీ), 2018లో (టీఆర్ఎస్) జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా వివేకానంద్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈసారి టికెట్ రేసులో తానూ ఉన్నానని ఇప్పటికే తన అనుచరుల ద్వారా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సంకేతాలు పంపడంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్ విషయం ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సిట్టింగ్ స్థానంలో ఉన్న ఎమ్మెల్యే వివేకానంద అదే పార్టీకి చెందిన వ్యక్తి కావడం ఈ ఇద్దరి మధ్య గత సంవత్సర కాలంగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ముచ్చటగా మూడోసారి తనకి టికెట్ వస్తుందనే ధీమాతో ఎమ్మెల్యే వివేకానంద ముందుకు సాగుతుండగా.. కాదు ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ శంభీపూర్ రాజుకు టికెట్ కన్‌ఫర్మ్ అంటూ ఆయన అనుచరులు ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి 2014, 2018లో రెండు పర్యాయాలు ఉద్యమ నాయకుడిగా ఉన్న శంభీపూర్ రాజు టికెట్ ఆశించి భంగ పడ్డాడు. 2023లో జరిగే ఎన్నికల్లో తనకు తప్పకుండా అసెంబ్లీ టికెట్ కేటాయిస్తారన్న పూర్తి నమ్మకంతో ఇప్పటికే గ్రేటర్ పరిధిలోని ఎనిమిది డివిజన్లలో గ్రౌండ్ వర్క్ పూర్తి చేసుకున్నారు .అంతేకాకుండా ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, విజయశేఖర్‌గౌడ్‌లతో పాటు కార్పొరేటర్ల భర్తలు మహమ్మద్ రఫీ, సురేష్‌రెడ్డిలు ఇప్పటికే ఎమ్మెల్సీ రాజుకు పూర్తి మద్దతు పలికి ఆయన వెంట తిరుగుతున్నారు. పైన పేర్కొన్న కార్పొరేటర్లు సైతం సంవత్సర కాలంగా ఎమ్మెల్యేకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇదే క్రమంలో కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీల్లో మెజార్టీ కౌన్సిలర్లకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రతిరోజు టచ్‌లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు.అదే విధంగా నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో సైతం కార్పొరేటర్లుగా కొనసాగుతున్న వారి స్థానిక సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడుతూ వస్తున్నారు. అంతేకాకుండా గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంగా కొనసాగుతున్న ఇంటిని సైతం అద్దెకు తీసుకొని ఇక్కడ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించుకున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో ఎమ్మెల్యే వివేకానంద సైతం ద్వితీయ శ్రేణి నాయకులతో డివిజన్ అధ్యక్షులను కలుపుకుని ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటూ తనకు అధినేత కేసీఆర్ టికెట్ ఇస్తారన్న పూర్తి నమ్మకంతో ముందుకు సాగుతున్నాడు. ఏది ఏమైనా ఈసారి టికెట్ విషయం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠను రేపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా లయన్స్ సంస్థల సేవా కార్యక్రమాలు విస్తృతం

**నంద్యాల:**

రాష్ట్రంలో ఉన్న 450 లయన్స్ క్లబ్బుల కు చెందిన లయన్స్ జిల్లా గవర్నర్లు, మాజీ గవర్నర్ల తో కూడిన ఆంధ్ర ప్రదేశ్ మల్టిపుల్ కౌన్సిల్ రెండు రోజుల సదస్సు గురువారంతో ముగిసింది.స్థానిక ప్రముఖ హోటల్ సమావేశ మందిరంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ అనిల్ కుమార్ శేట్ అధ్యక్షతన, అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ ఫౌండేషన్ ట్రస్టీ విజయ కుమార్ రాజు ముఖ్యఅతిథిగా నిర్వహించిన ఈ రెండు రోజుల సదస్సు లో రాష్ట్రంలో రానున్న సంవత్సరాలలో చేపట్టదలచిన సేవా కార్యక్రమాల గురించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నైతిక విలువలు, మానవ సంబంధాలు తో కూడిన విద్యను అందించడంలో భాగంగా దశలవారీగా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇచ్చి వారి ద్వారా విద్యార్థుల ఆలోచనలు సరైన మార్గంలో నడిచేలా చూడాలని అందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అదే విధంగా అంతర్జాతీయ లయన్స్ సంస్థ ఆకలి పై చేస్తున్నా పోరులో భాగంగ ఉచితంగా ఆహారం అందించే వాహనాలు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన పదార్థాలు తయారు చేసే ఆధునిక కిచెన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకు టన్నారు. మొదటి దశలో నంద్యాలలో ఈ కార్యక్రమానికి నాంది పలకడానికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నారు. విద్యా, ఆకలి కార్యక్రమాలతో పాటు ప్రజారోగ్యానికి సంబంధించి ఐఎంఏ రాష్ట్ర శాఖతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా డయాబెటిస్ వ్యాధి అవగాహన సదస్సులు, గుర్తింపు పరీక్షా శిబిరాలు, శాశ్వత చక్కర వ్యాధి నివారణ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ అవసరమైన నిధుల్ని కేటాయించాలని ఈ సదస్సులో కీలక నిర్ణయం తీసుకున్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను గురువారం సాయంత్రం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో లయన్స్ సేవా సంస్థ ఫౌండేషన్ అంతర్జాతీయ నాయకులు విజయకుమార్ రాజు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ జిల్లా గవర్నర్ రామచంద్ర ప్రకాష్, వైస్ గవర్నర్లు నాగేశ్వర యాదవ్, మాఘం గౌతమ్, మల్టిపుల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్ లు వివరించారు. సదస్సులో మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ అనిల్ కుమార్, అంతర్జాతీయ లయన్స్ ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధి విజయకుమార్ రాజు ల తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన లయన్స్ జిల్లా గవర్నర్లు గోపీచంద్ ,రామచంద్ర ప్రకాష్, మంగతాయారు, ఉషారాజు, పంకజాక్షన్, మాజీ లయన్స్ క్లబ్ మల్టిపుల్ చైర్ పర్సన్ లు కృష్ణంరాజు, ఏ వి ఆర్ ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, శివశంకర్, వేమా కోటేశ్వరరావు, ఉపేంద్ర, మాజీ గవర్నర్లు నాగేశ్వరరావు, నరసింహులు, సురేష్ ,కిషోర్, బయ్యా రవికుమార్, చిన్నపరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి మరో ఫ్లైఓవర్

**హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తీర్చి ప్రయాణం మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే నగర వ్యాప్తంగా రద్దీ ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తోంది. ఫలితంగా ప్రయాణికులకు చాలా సమయం ఆదా అవుతోంది. ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు తరహాలోనే లూప్‌లు ప్రవేశ పెట్టాలని భావిస్తోంది ప్రభుత్వం. ఎస్ఆర్డీపీ పథకంలో భాగంగా తలపెట్టిన 47 ప్రాజెక్టుల్లో 34 ప్రాజెక్టులు ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఇందులో ఉప్పల్, గచ్చిబౌలి, బయోడైవర్సిటీ, ఆర్టీసీ క్రాస్ రోడ్ జంక్షన్ల మీదుగా చేపట్టిన సెకండ్ లెవెల్ ఫ్లై ఓవర్లు ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. తాజాగా బైరామల్ గూడ సెంకడ్ లెవెల్ ఫ్లై ఓవర్ తో పాటు రెండు లూప్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో బైరామల్ గూడలో లూప్ లు రావడం ఎస్ఆర్డీపీలో తొలి నిర్మాణంగా చెప్పుకోవచ్చు. ఎల్బీ నగర్, చంపాపేట, సాగర్ రింగు రోడ్డు మార్గాల వైపు వెళ్లేందుకుగానూ ఈ లూప్ లు ఎంతగానో దోహదపడుతున్నాయి. బైరామల్ గూడ సెకండ్ లెవెల్ ఫ్లై ఓవర్ కు రూ.134.25 కోట్లు, బైరామల్ గూడ ఎల్ హెచ్ఎస్ లూప్ రూ.21.63 కోట్లు, బైరామల్ గూడ ఆర్ హెచ్ఎస్ లూప్ కు రూ.22.30 కోట్లతో నిర్మాణం జరుగుతుంది. లూప్ లు, సెకండ్ లెవెల్ ఫ్లై ఓవర్లు వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు చెబుతున్నారు. బైరామల్ గూడలో రెండు ఫ్లైఓవర్ల ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఎల్బీనగర్ నుంచి కర్మాన్ ఘాట్ వైపునకు వెళ్లే వాహనాలకు.. అటు నుంచి ఎల్బీనగర్ చౌరస్తాకు చేరుకునే వారికి బైరామల్ గూడ చౌరస్తాలో ఫ్లైఓవర్లు పూర్తి చేసుకొని అందుబాటులోకి వచ్చింది. ఈ క్రమంలోనే చాంద్రాయణగుట్ట ఓవైసీ దవాఖాన, కర్మాన్ ఘాట్ వైపు నుంచి బైరామల్ గూడ చౌరస్తాలో ఆగకుండా చింతలకుంట చెక్ పోస్టు, గుర్రంగూడ వైపు సాగర్ రోడ్డుకు చేరుకునేలా ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతోంది. ఇది సెకండ్ లెవెల్ ఫ్లైఓవర్. ఇప్పుడున్న ఫ్లైఓవర్ పై నుంచి సాగిపోతోంది. కర్మాన్ ఘాట్ రోడ్డు నుంచి మూడు లేన్లతో మొదలై చౌరస్తా వద్ద ఆంగ్ల అక్షరం వై ఆకారంలో రెండు వైపులా విడిపోతుంది. చింతలకుంట చెక్ పోస్టు రోడ్డుపైకి, మరొకటి సాగర్ రోడ్డుపైకి వాహనాలు వెళ్లనున్నాయి.ఎల్బీ నగర్ నుంచి చంపాపేటకు, సాగర్ రింగు రోడ్డు నుంచి ఎల్బీనగర్ కు వెళ్లాలంటే చౌరస్తా వద్ద ఆగక తప్పడం లేదు. ఇందుకు పరిష్కారంగా రెండు లూప్ లను నిర్మిస్తున్నారు. సాగర్ రింగు రోడ్డు నుంచి ఎల్బీ నగర్ వెళ్లే వాహనాలు చౌరస్తా వద్ద ఆగి, గ్రీన్ లైట్ వెలిగాక కుడివైపుకు వెళ్లాలి. ఇక మీదట ఆగకుండా వెళ్లేలా సాగర్ రింగు రోడ్డు నుంచి వచ్చే వాహనాలను చంపాపేట రోడ్డు వైపుకు తీసుకెళ్లి ఎడమవైపుకు మళ్లించి, అప్ ర్యాంపు ద్వారా కర్మాన్ ఘాట్, ఎల్బీ నగర్ ఫ్లైఓవర్ కు సదరు వాహనాలు చేరనున్నాయి. ఎల్బీ నగర్ నుంచి చంపాపేట వెళ్లే వాహనాలు చౌరస్తా వద్ద ఆగి కుడివైపుకు మళ్లాల్సి ఉండేది. అలాంటిదేమీ లేకుండా ఎల్బీ నగర్ – కర్మాన్ ఘాట్ ఫ్లైఓవర్ పైకి వాహనాన్ని తీసుకెళ్లి, చౌరస్తా అవతల ఉండే డౌన్ ర్యాంపు మీదుగా సాగర్ రోడ్డు నుంచి చంపాపేట వైపు వెళ్లే రోడ్డుకు అనుసంధానం చేయనున్నారు.

# నా కుమారుడు ఎటువంటి తప్పు చేయలేదు

**-మాగుంట శ్రీనివాసులురెడ్డి**

**ఒంగోలు**

నా కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఎటువంటి తప్పు చేయలేదని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు.
ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో మాగుంట మాట్లాడుతూ మా నాన్న గారు స్థాపించిన వ్యాపారం 70 సంవత్సరాల వ్యాపారం.ఇటువంటి వ్యాపారాలు పది రాష్ట్రాల్లో చేస్తూఉన్నాము. అలాగే నాకు ఈ వ్యాపారంలో 50 సంవత్సరాల అనుభవం ఉంది.మాగుంట కుటుంబం ఏ రాష్ట్రంలో కూడా తప్పు చేయలేదు.నా కుమారుడు రాఘవరెడ్డిని కోర్టులో కలిసినప్పుడు,నాన్న పెదనాన్న సుబ్బరామిరెడ్డి గారి పేరు ఎప్పుడూ అప్రతిష్టపాలు చేయను.మీకు తలవంపులు వచ్చే పని కూడా చేయను అని నా కుమారుడు అన్నాడు.అందుకే నాకు నా కుమారుడు మీద నమ్మకం ఉంది.నా కుమారుడు రాఘవరెడ్డి ఎక్కడా తప్పు చేయలేదు.అందుకే నేను ధైర్యంగా ఉన్నాను.దయచేసి మీరు ధైర్యంగా ఉండండని అటువంటి భరోసాతో గట్టిగా చెబుతున్నప్పుడు అనిపించింది, భగవంతుడా ఇటువంటి బిడ్డను నాకు ప్రసాదించినందుకు నీకు జన్మజన్మలకి రుణపడి ఉండాలని గర్వంగా కూడా ఎప్పుడూ ఉంటుంది.నేను రాజకీయాలలోకి వచ్చి 32 సంవత్సరాలు. సుబ్బారామరెడ్డి గారు నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన తర్వాత,ఎటువంటి తప్పులు రాజకీయంలో కూడా చేయకుండా సజావుగా సాగిపోతున్న మాగుంట కుటుంబం ఇది.
అందుకే మాగుంట కుటుంబ శ్రేయోభి ,లాషులు,ప్రకాశం జిల్లా ప్రజలందరికి మాగుంట కుటుంబం ఎప్పుడూ తప్పు చేయలేదు కనుక వారిని కుటుంబాన్ని ఆశీర్వదించండి.త్వరితగతిన ఈ సమస్యలన్నీ తీరిపోయేలా భగవంతుడ్ని ప్రార్థించండని మాగుంట జిల్లా ప్రజలను కోరారు.

# తిరుపతి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం మన అదృష్టం

**ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి**

**తిరుపతి**



తిరుపతి నగరం 893వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం మనందరి అదృష్టమని తిరుపతి శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు.తిరుపతి పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే భూమన, నగర మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, నగర ప్రముఖులు శ్రీగోవింధరాజ స్వామి ఆలయం నుండి పెద్ద జీయంగార్, చిన్న జీయంగార్, అర్చకుల ఆశీస్సులు తీసుకొని నాలుగు మాడా వీధుల్లో గోవింధ నామాలు జపిస్తూ రామానుజుచార్యుల వారి చిత్ర పటాలతో ప్రదర్శనగా వెల్లడం జరిగింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువే శ్రీవెంకటేశ్వర స్వామి అవతారంలో స్వయంభువుగా వెలిసిన మహా పుణ్యక్షేత్రమిదని, దైవసమానులైన సమతా మూర్తి శ్రీ రామానుజాచార్యులు 1130 ఫిబ్రవరి 24వ తేదీన శంకుస్థాపన చేసిన ఊరు తిరుపతిని, ప్రపంచంలో వ్యక్తులకు మాత్రమే జన్మదిన వేడుకలు జరుగుతాయని, అయితే ఓ ప్రాంతానికి జన్మదిన వేడుకలు జరగడమంటే ఒక్క తిరుపతికి మాత్రమేనని ఆయన వివరించారు. ఆ భగవంతుని అనుగ్రహం వల్లే తాను ఇలాంటి మహోన్నత కార్యక్రమాన్ని చేస్తున్నానని, ఇంత గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగా తన పూర్వజన్మ సుకృతంగా భూమన ఉద్ఘాటించారు. తిరుపతి ప్రాభవాన్ని కాపాడుకోవాలని భూమన పిలుపు నిచ్చారు. టీటీడీ, నగరపాలక సంస్థ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.బాబు,రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి,హనుమంత నాయక్, మునిరామిరెడ్డి,శేఖర్ రెడ్డి, పొన్నాల చంద్ర, ఆంజినేయులు ,నారాయణ పొన్నాల చంద్ర,అనీల్ కుమార్, వెంకటరెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి,దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి,నీలం భాలాజీ,గోపి యాదవ్,మబ్బు నాధమునిరెడ్డి,జెల్లి తులసీ యాదవ్,భరణీ యాదవ్,ప్రసాద్ రాజు,చిన్నముని,జక్కా శరత్,అశోక్ రెడ్డి,జ్యోతిప్రకాష్,లవ్లీ వెంకటేష్,నాగిరెడ్డి,రాజేంధ్ర,బాలిశెట్టి కిశోర్,సురేష్,వెంకటేష్ రాయల్,డిష్ చంధ్ర, సోమశేఖర్ రెడ్డి,బసవ గీత,దూది కుమారి,ఆదిలక్ష్మి,శ్యామల,మధుబాలా,శ్రీ సిటీ రామచంధ్రారెడ్డి,రెడ్డివారి ప్రభాకర్ రెడ్డి,పెన్నా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.తిరుమల శ్రీవారి పాదాల చెంత తిరుపతి 893వ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి పూజా కైంకార్యాలను నిర్దేశించిన జగద్గురు శ్రీ రామానుజాచార్యులే స్వయంగా శంకుస్థాపన చేసిన ఒక నాటి బ్రాహ్మణ అగ్రహారమైన నేటి తిరుపతి పరపతి మరింత ఎత్తుకు పెరిగేలా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో ఈ పండగ కొనసాగింది. తిరుపతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలుత శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో భూమన కరుణాకర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి శ్రీగోవిందరాజు స్వామి ఆలయంలో సమర్పించారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వద్ద అర్చకులు, జియ్యర్ స్వాముల ఆశీస్సులు తీసుకుని వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భజన మండళ్ళ కళా ప్రదర్శనల నడుమ ఆధ్యాత్మిక యాత్ర శోభాయమానంగా జరిగింది. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన చెక్క భజనలు,కోలాటాలు,కళా ప్రదర్శనలు ఆధ్యాంతం ఆకట్టుకున్నాయి. స్వామివారి భక్తులు పౌరాణిక వేషధారణలో పాల్గొని తమ భక్తి ప్రపత్తులు ప్రదర్శించారు. కనుల పండగలా కొనసాగిన భక్తి యాత్ర ఆద్యంతం గోవింద నామ స్మరణలతో తిరుపతి పులకించిపోయింది. అడుగడుగునా భక్తులు పచ్చ తోరణాలు కట్టి, పుష్పాలు, పసుపు నీళ్లు గుమ్మరిస్తూ,గుమ్మడి కాయలతో దిష్టి తీస్తూ కర్పూర హారతులు పడుతూ తమ భక్తిని చాటుకున్నారు.

# యాదాద్రీశుడి సేవలో గవర్నర్

**నల్గొండ :**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నేడు నాలుగో రోజు ఉదయం వత్రశాయి అలంకరణ సేవ అత్యంత వైభవంగా కొనసాగుతుంది. పశ్చిమ రాజగోపురం గుండా సేవను తిరుమాడవీధుల్లో ఊరేగించారు. అనంతరం వేంచేపు మండపం పై ఆస్థానం చేసి, వేదమంత్రాలు, దివ్యప్రబంధ పశురాలను పఠించారు. సాయంత్రం హంస వాహన అలంకరణ సేవ నిర్వహించనున్నారు ఆలయ అధికారులు. ఈనేపథ్యంలో.. యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టకు గవర్నర్ తమిళసై చేరుకున్నారు. గవర్నర్ ను గార్డ్ ఆఫ్ హానర్ తో జిల్లా అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. నాలుగో రోజు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం జరిగే హోమం, వటపత్ర శాయి అలంకార సేవలో గవర్నర్ తమిళసై పాల్గొన్నారు.మాడవీధుల్లో ఊరేగిన శ్రీస్వామి వారి సేవోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు.



ఉదయం 9.05 గంటలకు యాదగిరి గుట్టకు చేరిన గవర్నర్ మొదటగా స్వయంభూ నరసింహుడి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ మాట్లాడుతూ.. కరోనా విలయం, ఆలయ పునర్వ్యవస్థీకరణ తర్వాత జరుగుతున్న మొట్టమొదటి బ్రహ్మోత్సవాలు ఇవి అని కొనియాడారు. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈసారి చాలా ప్రత్యేకమైనవని, అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని గవర్నర్ తెలిపారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా, సుఖవంతంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ప్రజలందరూ యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించాలని కోరారు. నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రజలు పాల్గొని, స్వామివారిని దర్శించుకోని, బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## బాబురెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలను గెలిపిద్దాం

**గూడూరు**

గూడూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్మిక ఉద్యోగ పట్టభద్రులు నాయకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు రాష్ట్ర రాజకీయ విద్యా సబ్ కమిటీ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని ఉపాధ్యాయులు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యతన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గతంలో సమస్యల పరిష్కారానికి విటపు బాల సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు రెడ్డి ఎంతో కృషి చేశారని గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రాజకీయ పార్టీలు ప్రవేశించాయని అన్నారు ఈ సమావేశంలో వెంకట్రామిరెడ్డి, జోగి శివకుమార్, వెంకటరమణ, బివి రమణయ్య, గోపి, పుట్టా శంకరయ్య పాల్గొన్నారు .

## కౌరు శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

**ఏలూరు**

జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేయడానికి కౌరు శ్రీనివాస్ పార్టీ కార్యాలయం నుండి భారీ ఊరేగింపుతో ఏలూరు బయలుదేరి వెళ్లారు. ముందుగా నరసాపురం రోడ్డులోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం వివిధ వాహనాలలో నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు, అడబాల రమణ,చిట్టూరి ఏడుకొండలు, కుక్కల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నారాయణ కుమార్తె నివాసంలో ఏపీ సీఐడీ సోదాలు

**హైదరాబాద్**

మాజీ మంత్రి నారాయణ రెండో కుమార్తె నివాసంలో ఏపీ సీఐడీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్ మాదాపూర్లోని శరణి నివాసంలో సీఐడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మనీ రూటింగ్కు పాల్పడి అమరావతిలో భూముల కొనుగోలు చేసినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. దాదాపు 146 ఎకరాలు కొనుగోలు చేసినట్టుగా గుర్తించగా పక్కా ఆధారాలతో సోదాలు చేస్తున్నట్టుగా సీఐడీ వర్గాలు వెల్లడించాయి.

## తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం ఎంసెట్ షెడ్యూలు విడుదల చేసింది. మే 29 నుండి జూన్ 1 వరకు ఎంసెట్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 3 నుండి ఆన్లైన్ అప్లికేషన్స్ స్వీకరణ జరుగుతుంది. ఆన్లైన్ అప్లికేషన్ స్వీకరణకి చివరి తేదీ ఏప్రిల్ 10. ఏప్రిల్ 12 నుండి 14 వరకు ఎడిట్ చేసుకునే అవకాశం వుంటుంది. 250 రూపాయల లేట్ ఫీజుతో ఏప్రిల్ 15 వరకు ఛాన్స్ వుంటుంది. 500 రూపాయల లేట్ ఫీజుతో ఏప్రిల్ 20 వరకు ఛాన్స్. 2500 రూపాయల లేట్ ఫీజు తో 25 ఏప్రిల్ వరకు ఛాన్స్. 5000 రూపాయల లేట్ ఫీజు తో మే 2వరకు ఛాన్స్. ఏప్రిల్ 30 నుండి ఆన్లైన్ లో ఎంసెట్ హాల్ టికెట్స్ వుంటుంది. మే 7,8, 9 తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్షలు, మే10,11న అగ్రికల్చర్ అండ్ మెడికల్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం 3 నుండి 6 వరకు రెండవ సెషన్ పరీక్ష వుంటుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎంసెట్ ఫీజు 500 రూపాయలు, ఇతర విద్యార్థులకు ఎంసెట్ ఫీజు 900 రూపాయలు. ఈసారి ఎంసెట్ ద్వారా నే బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్స్ జరగనున్నాయి. ఈసారి కూడా ఎంసెట్ లో ఇంటర్ వేయిటేజీ వుండదు.

## మేజర్ పంచాయతీ గ్రామంలో సమస్యల మెండు

**బ్రాహ్మణ కొట్టుకూరు**




బ్రాహ్మణ కొట్టుకూరు గ్రామమును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అధికారులు దృష్టి పెట్టక, గ్రామంలో సమస్యలు తీవ్ర రూపం దాల్చినది. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు 9 నెలలు గడచిన మంజూరు చేయకపోవడం, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనివలన చెత్త ఎక్కడపడితే, అక్కడ పేరుకు పోయి, దుర్వాసన వెదజల్లుతుంది. గ్రామ వీధుల్లో చిన్న చిన్న కల్వర్టులు శిథిలావస్థకు చేరి, ఆటో, పాదాచారులకు ఇబ్బంది కలుగుచున్నది. వీధి దీపాలు అక్కడక్కడ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కుక్కల గుంపు ప్రతి వీధులలో, కేజీ రోడ్డు మార్గాలలో సంచరిస్తూ, భయభ్రాంతులను సృష్టిస్తున్నాయి. కుక్కలను నియంత్రించడంలో గ్రామపంచాయతీ వారు ఘోరంగా విఫలమయ్యారు. గతంలో పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేస్తే, కుక్కలను పట్టేవారు లేరని నందికొట్కూరు మున్సిపాలిటీ వారికి చెప్పండి అని వారు అన్నారు. కుక్కల సైర్య విహారం చేస్తుంటే, చిన్నారులలో వణుకు పుట్టిస్తుంది. ప్రతి వీధులలో సమస్యలు తిష్ట వేశాయి. పారిశుద్ధ్యం సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. పేరుకు మేజర్ పంచాయతీ అభివృద్ధి అట్టడుగున ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పూర్తయిన గుత్తి ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్ట్

**అనంతపురం:**

ధర్మవరం – గుత్తి డబ్లింగ్, విద్యుద్దీకరణ ప్రాజెక్ట్ ను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. ఏపీలో డబ్లింగ్ తో పాటు విద్యుదీకరణను పూర్తి చేసుకున్న మరో కీలకమైన ప్రాజెక్ట్ ఇది. చిగిచెర్ల నుంచి ధర్మవరం మధ్య విభాగాన్ని డబ్లింగ్ మరియు విద్యుదీకరణతో సహా పూర్తి చేసి విజయవంతంగా ప్రారంభించింది దక్షిణ మధ్య రైల్వే. ఫలితంగా గుత్తి నుంచి ధర్మవరం వరకు మొత్తం 90 కిలోమీటర్ల మేర డబుల్ రైల్వే లైన్ కనెక్టివిటీతో విద్యుద్దీకరించబడింది.గుత్తి – ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్ట్ ఏపీలో ఒక ప్రాముఖ్యమైన రైలు లింక్. ఇది దక్షిణ భారత రాష్ట్రాలకు ఒక ప్రవేశ ద్వారంగా కుడా పనిచేస్తుంది. ఈ లైన్ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగుళూరు, కర్ణాటక రాజధాని నగరం మరియు వెలుపల కలిపే ముఖ్యమైన మార్గాల్లో ఒకటిగా పనిచేస్తుంది. రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ జెడ్ సర్వీస్ (రైట్స్) ద్వారా 90 కిలోమీటర్ల మేర గుత్తి -ధర్మవరం ప్రాజెక్టు డబ్లింగ్ మరియు విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం మంజూరైన వ్యయం రూ. 636.38 కోట్లు. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా రైల్వే శాఖ ద్వారా మాత్రమే నిధులు సమకూర్చడం జరిగింది.గుత్తి -ధర్మవరం మధ్య 90 కిలోమీటర్ల మేర పనులు దశలవారీగా చేపట్టారు. మొదటగా కల్లూరు – గార్లదిన్నె మధ్య 13 కిలోమీటర్ల దూరం డబ్లింగ్ మరియు విద్యుద్దీకరణ పనులు సెప్టెంబర్, 2019 లో పూర్తయ్యాయి. దీని తర్వాత చిగిచెర్ల మరియు జంగాలపల్లె మధ్య 11 కిలోమీటర్లు జూన్ 2020లో, గార్లదిన్నె–తాటిచెర్ల మధ్య 9 కిలోమీటర్లు నవంబర్, 2020లో ప్రారంభించబడింది. 2021 అక్టోబర్లో కల్లూరు – గుత్తి మధ్య 27కి.మీ.లు మరియు ఆగస్ట్, 2022లో తాటిచెర్ల – జంగాలపల్లె మధ్య 19 కి.మీ.లు. ప్రారంభించబడింది. ఇప్పుడు. చివరి విభాగంలో 11 కి.మీ.ల దూరం వరకు మొత్తం పనులు పూర్తి చేయడంతో రైలు కార్యకలాపాలు సాగించేందుకు గాను ఈ మొత్తం ప్రాజెక్ట్ ప్రారంభించబడింది.ఈ ప్రాజెక్ట్ ద్వారా భారీగా రద్దీ తగ్గుతుంది. బెంగళూరు మరియు ఆ తర్వాతి స్టేషన్లకు ఎక్కువ సంఖ్యలో ప్యాసింజర్, సరకు రవాణా చేసే రైళ్లను నడపడానికి వీలు కల్పిస్తుంది. ఇది సెక్షన్లోని రైళ్ల సగటు వేగాన్ని పెంచడంలో కూడా సహాయపడుతుంది. అలాగే మెరుగైన రైలు కనెక్టివిటీతో ఈ ప్రాంతం యొక్క సామాజిక–ఆర్థిక అభివృద్ధికి కూడా సహాయపడుతుంది. ధర్మవరం–బెంగళూరు మధ్య నైరుతి రైల్వే పరిధిలోని డబుల్లైన్ పనులు కూడా వీటితోపాటు ప్రారంభించడబడి అందులో కొన్ని విభాగాలు పూర్తవడం జరిగింది. కీలకమైన ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసిన సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అభినందించారు.

# మరోసారి విచారణకు రాని అమరావతి కేసు

**న్యూఢిల్లీ :**

అమరావతి రాజధానిపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ జగన్ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ మరో సారి వెనక్కు వెళ్లింది. హైకోర్టు తీర్పుపై స్టే తెచ్చుకోవాలని జగన్ సర్కార్ డిస్పరేట్ గా ప్రయత్నిస్తోంది. హై కోర్టు తీర్పు వెలువరించిన ఆరు నెలల పాటు నిమ్మకు నీరెత్తినట్లు ఊరుకున్న జగన్ సర్కార్ ఆ తరువాత హడావుడిగా సుప్రీం ను ఆశ్రయించి, తమ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని అభ్యర్థిం చింది. వైసీపీ ఎంపీ, లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విషయంలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన గతంలో అమరావతి కేసును అత్యవసరంగా విచారించాలంటూ బెంచ్ ముందు ప్రస్తావించారు. 23వ తేదీన తొలి కేసుగా విచారిస్తామని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ నాగరత్నలతో కూడిన ధర్మాసనం తెలిపింది. అయితే విచారణకు వచ్చే కేసులు జాబితాలో అమరావతి కేసు లేదు. ఇందుకు సీజేఐ ఈ నెల 14న జారీ చేసిన సర్క్యులరే కారణమని చెబుతున్నారు. ఒక సారి నోటీసు అయిన కేసులను బుధ, గురు వారాల్లో విచారణ చేయవద్దని ఆ సర్క్యులర్ సారాంశం. అందుకే అమరావతి కేసు విచారణకు రాలేదని చెబుతున్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చిన ఆరు నెలల తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి అత్యవసరంగా స్టే కోసం ప్రభుత్వం అదే పనిగా ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రయత్నాలు ఫలించడం లేదు. అందుకు ఇటీవల నిరంజన్ రెడ్డి వ్యవహారం కూడా ఒక కారణమన్న ప్రచారం పొలిటికల్ సర్కిల్స్ లోనూ, లీగల్ సర్కిళ్లలోనూ జోరుగా సాగుతోంది. జగన్ కు సంబంధిం చిన కేసుల బెంచ్ హంటింగ్ కు ఆయన పాల్పడుతున్నారన్నదే ఆ చర్చ, ఈ నేపథ్యంలోనే అమరావతి కేసులో విచారణకు రాకపోవడం, ఎప్పుడు వస్తుందన్నదానిపై స్పష్టత లేకపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరో వంక గత ఏపీ ప్రభుత్వం అమరావతిని చట్ట బద్ధంగా ఏర్పాటు చేసినట్లుగా కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీం కు నివేదించింది కూడా. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనే అమరావతి విషయాన్ని తేల్చేయాలన్న ఆత్రంతో ఉన్న జగన్ సర్కార్ సుప్రీంలో అమరావతి కేసు విచారణకు రాకపోవడం ఇబ్బందుల్లో పడేసింది. మరో వైపు సాధ్యమైనంత త్వరగా అమరావతిని ఖాళీ చేసి విశాఖకు మకాం మార్చేయాలన్న తొందర ప్రదర్శిస్తున్న జగన్ కు ఈ కేసు విచారణ జాప్యం అవుతుండటం ఒక విధంగా ఆయనను అసహనానికి గురి చేస్తున్నది.అమరావతి కేసు విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సంగతి తరువాత కనీసం హైకోర్టు తీర్పుపై స్టే అయినా దక్కితే చాలని జగన్ సర్కార్ ప్రయత్ని స్తోంది. విశాఖలో ఏపీ గ్లోబల్ ఇన్ వెస్టర్ల సదస్సు నాటికి విశాఖ రాజధానిగా పాలన సాగిస్తామన్న కచ్చితమైన ప్రకటన చేయాలని ఉవ్విళ్లూరుతున్న జగన్ కు సుప్రీం కోర్టులో అమరావతి కేసు విచారణకు రాకపోవడం ఆశనిపాతంగానే పరిశీలకులు చెబుతున్నారు.

# లిక్కర్ స్కామ్ లో రోజుకో మలుపు

**న్యూఢిల్లీ :**

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో పరిణామం చోటుచేసుకుంటుంది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. ఇప్పటివరకు ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఈ కేసులో దర్యాప్తు ఎదుర్కొంటుండగా.. తాజాగా ఈ సెగ ముఖ్యమంత్రిని తాకింది. ఢిల్లీ మద్యం కేసులో ఉప ముఖ్యమంత్రి సిసోడియా హస్తం ఉన్నట్లు ఆరోపణలు రాగా ఈ కుంభకోణంపై చేపట్టిన విచారణల్లో భాగంగా ఇప్పటికే పలువురిని అరెస్టు చేశారని తెలిసిందే. ఈడీ, సీబీఐ వేర్వేరుగా విచారమలు జరుపుతున్నాయి. సిసోడియా సన్నిహితుడైన విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రారెడ్డి, బినోయ్ బాబు, సమీర్ మహేంద్ర సహా ఏడుగురిని నిందితులుగా పేర్కొంటూ సీబీఐ ఛార్జీషీటు దాఖలు చేసింది. తాజాగా మరోసారి సిసోడియాకు సమన్లు ఇచ్చింది. వచ్చే ఆదివారం ఆయన అధికారుల ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఇప్పుడు ఈ కేసులో కేజ్రీవాల్ పీఏను ఈడీ ప్రశ్నించింది. లిక్కర్ స్కామ్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాపై గూఢచర్య కేసు పెట్టింది సీబీఐ. ఈ కేసు పెట్టేందుకు అనుమతినివ్వాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు రిక్వెస్ట్ పెట్టుకోగా.. అందుకు ఆ శాఖ అనుమతినిచ్చింది. అవినీతి నియంత్రణ చట్టం కింద ఈ కేసు నమోదు చేసింది. 2015లో ఆప్ అధికారంలోకి వచ్చిన తరవాత పెట్టినట్టు సీబీఐ నిర్ధరించింది. ఢిల్లీలోని విజిలెన్స్ డిపార్ట్మెంట్ సిసోడియా చేతుల్లోనే ఉంది.



ఈ అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఆయన రాజకీయ గూఢచర్యానికి పాల్పడ్డారని ఇటీవలే సీబీఐ రిపోర్ట్లో స్పష్టం చేసింది. ప్రభుత్వ విభాగాలన్నింటిపైనా రహస్యంగా నిఘా పెట్టారని, గూఢచర్యం చేశారని సీబీఐ తేల్చి చెప్పింది. స్వతంత్రంగా పని చేసే సంస్థలపైనా నిఘా పెట్టారని సీబీఐ చెబుతోంది. ప్రభుత్వంలోని అన్ని విభాగాలు, అందులోని ఉద్యోగులు ఎలా పని చేస్తున్నారో తెలుసుకునేందుకు 2015లో ఈ ఫీడ్బ్యాక్ యూనిట్ను ఏర్పాటు చేసింది ఆప్ సర్కార్. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వెంటనే కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ఇది ఏర్పాటైంది. ఇందుకోసం రూ.కోటి ఖర్చు చేసింది. 2016 నుంచి ఈ సంస్థ కార్యకలాపాలు మొదలయ్యాయి. అయితే... ఈ యూటిన్తో అవినీతికి సంబంధించిన వ్యవహారాలపై నిఘా పెట్టడంతో పాటు రాజకీయ అవసరాలు తీర్చుకునేందుకూ ఉపయోగించారని తీవ్రంగా ఆరోపిస్తోంది సీబీఐ.రూ.36 లక్షల మేర ఇందుకోసం ఖర్చు చేసిందనీ చెబుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో సిసోడియా కీలక పాత్ర పోషించారని ఆరోపిస్తోంది. ఆయనతో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న అందరిపైనా కేసు నమోదు చేసేలా అనుమతినివ్వాలని సీబీఐ లెఫ్ట్నెంట్ గవర్నర్ సక్సేనాను కోరింది. ఆయన ఆమోద ముద్ర వేసి కేంద్ర హోం శాఖకు పంపగా అక్కడి నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఫలితంగా సిసోడియాపై స్నూపింగ్ కేసు నమోదు చేశారు సీబీఐ అధికారులు. దీనిపై సిసోడియా మండిపడుతున్నారు. అత్యంత దారుణం అంటూ ట్వీట్ చేశారు. అబద్ధపు కేసులు తనపై పెడుతున్నారంటూ విమర్శించారు. ఆమ్ఆద్మీ పార్టీ ఎదుగుతున్న కొద్ది తమపై ఇలాంటి కేసులూ పెరుగుతాయని అసహనం వ్యక్తం చేశారు సిసోడియా.

## శిథిలావస్థలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం

**బద్వేలు**



బద్వేల్ రెవెన్యూ ఆవరణలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది గత 15 సంవత్సరాలుగా ఈ కార్యాలయానికి ఇదే పరిస్థితి ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఈ కార్యాలయం ఇప్పుడు చూస్తే దారుణంగా తయారయింది సంబంధిత శాఖ అధికారులు ఈ కార్యాలయం గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది 15 సంవత్సరాల క్రితం స్థానిక చిత్తవడం రోడ్డులో మార్కెట్ యార్డ్ ఎదురుగా ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి కొత్తగా భవనాలు నిర్మించడంతో అక్కడికి కార్యాలయాన్ని తరలించారు పాత కార్యాలయాన్ని పూర్తిగా మర్చిపోయారు పది సంవత్సరాల క్రితం పాత ఫారెస్ట్ కార్యాలయంలో సబ్ డి ఎఫ్ ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించి వేలకు వేలు రూపాయలు ఖర్చు చేసి మరమ్మతులు కూడా చేశారు కానీ ఆ ప్రతిపాదన అధికారులు మానుకోవడంతో పాత ఫారెస్ట్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది

## దుర్గ గుడిలో నూతన పాలక మండలి

**విజయవాడ**

ఇంద్రకీలాద్రిపై పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, మేయర్ భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినట్టు కర్నాటి రాంబాబు సంతకం పెట్టారు. చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి పాటుపడతాం. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం కలిపిస్తాం. అందరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళతాం. కొన్ని పత్రికల్లో వార్తలు అవాస్తవాలు రాస్తున్నారు. తెలుసుకొని నిజాలు రాయండని అన్నారు. .

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం

**కడప**

కాంగ్రెస్ పార్టీ కి పునర్వైభవం తథ్యం. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 52 లోక్ సభ స్థానాల్లో గెలిచింది. ఇండియా టుడే – సి ఓటర్ తాజా సర్వే ప్రకారం ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ కు 191 స్థానాలు వస్తాయని తేలింది. దీని బట్టి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ గణనీయంగా పుంజుకొన్నట్లు తెలుస్తోంని కాంగ్రెస్ సినీయర్ నేత తులసి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వైకాపా పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. జనవరిలో ఐ ప్యాక్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర కేబినెట్ లో ఉన్న 25 మంది మంత్రుల్లో 20 మంది ఓ డిపోతారని, 13 మంది మాజీ మంత్రుల్లో 11 మంది ఓ డిపోతారని తేలింది. కాంగ్రెస్ పార్టీ తోనే ప్రత్యేక హోదా, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. కాబట్టి అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి పునర్ వైభవం తథ్యమని అయన అన్నారు.

## ఆర్టీసీ బస్సులో భారీ చోరీ

**హైదరాబాద్**

భాగ్యనగరం నడిబొడ్డున పట్టపగలు 10 లక్షల చోరీ జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో నారాయణపేట నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సులో ఈ సంఘటన చోటుచేసుకుంది. నారాయణపేటలో బంగారు వ్యాపారం చేసుకునే శివ దగ్గర 10 లక్షల రూపాయల లిక్విడ్ క్యాష్ తో వ్యాపార నిమిత్తం ఆర్టిసి బస్సులో హైదరాబాద్ కు వస్తున్నాడు. ఈ క్రమంలో సరిగ్గా పోలీస్ అకాడమీ సమీపంలో పిల్లర్ నెంబర్ 42 దగ్గర ఓ దుండగుడు బైక్ పై ఆర్ టి సి బస్సు ఎదురుగా వచ్చి బైక్ ను అడ్డంపెట్టి బస్సులోకి ఎక్కాడు. సరిగ్గా శివ సీటు దగ్గరికి వెళ్లి, శివ కంట్లో కారం చల్లి పది లక్షల నగదు ఉన్న బ్యాగును ఎత్తుకొని వెళ్ళాడు. ఈ సంఘటన అడ్డుకునేందుకు ప్రయత్నం చేసిన ఆర్టీసీ కండక్టర్ ను తోసివేయడంతో ఆయన కింద పడిపోయాడు. ఇంతలో తేరుకున్న బాధితుడు అరుస్తూ బస్సు దిగి దొంగను పట్టుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో తన దగ్గర ఉన్న కత్తి తీసుకొని దాడి చేసేందుకు దొంగ ప్రయత్నించడంతో శివ వెనక్కు తగ్గాడు. వెంబడే అక్కడినుంచి దొంగ పరారయ్యాడు. ఇదంతా భాగ్యనగరం సెంటర్లో.. పోలీస్ అకాడమీ సమీపంలో జరగడం విశేషం. అనేక సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతా ఉన్న నగరంలో పట్టపగలే ఈ విధంగా ఆర్టీసీ బస్సులో చోరీ జరగడం గమనార్హం. నగరంలో అనేక సీసీ కెమెరాలు ఉన్న కూడా ప్రయోజనం కనిపించడం లేదు. సంఘటన జరిగి దాదాపు మూడు గంటలు గడుస్తున్నా ఇప్పటికీ దొంగను పట్టుకోకపోవడంతో బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు పరిశీలనలో ఉంది.

## నాలుగు పులుల సంచారం

**అదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మం. పిప్పల్ కోటి రిజర్వాయర్ సమీపంలో నాలుగు పెద్దపులుల సంచారం కలకలం రేపింది. గురువారం అర్ధరాత్రి రిజర్వాయర్ వద్ద పనిచేస్తున్న డ్రైవర్లకు పులులు కనిపించాయి. గతంలో ఇదే ప్రాంతంలో సంచరించిన పులులుగా స్థానికులు భావిస్తున్నారు. పులుల ఆనవాళ్లు కోసం ఫారెస్ట్ అధికారులు వెతుకుతున్నారు. గతంలో వచ్చిన పులుల.. లేదా వేరే పులుల అని పరిశీలిస్తున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# హాస్పిటల్ లో పెండ్లి

**మంచిర్యాల**

మంచిర్యాలలో ఓ ఆసక్తికరమైన సన్నివేశం ఆవిష్కృతమైంది. ప్రపంచంలో ఇప్పటివరకు ఎక్కడ జరగని సంఘటన మంచిర్యాల లో జరిగింది. పెండ్లి పీటలపై జరుగవలసిన పెండ్లి ఆసుపత్రిలో జరిగింది. శస్త్ర చికిత్స జరిగి ఆసుపత్రిలో బెడ్ పై ఉన్న వధువుకు వరుడు తాళికట్టాడు. పెండ్లి మండపం లేదు. భాజాభజంత్రీలు లేవు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సందడి లేదు. నిరాడంబరంగా ఆసుపత్రిలో జరిగింది.

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కు చెందిన బానోథ్ శైలజ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బస్వరాజు పల్లె గ్రామానికి చెందిన హట్కార్ తిరుపతి కి వివాహం నిశ్చయం అయ్యింది. గురువారం లంబాడిపల్లిలో పెండ్లి జరగవలసి ఉండగా వధువు శైలజ బుధవారం అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించారు. బెడ్ రెస్ట్ అవసరమని వైద్యులు చెప్పడంతో ఇన్ పేషెంట్ గా ఉండిపోయింది. విషయం పెండ్లి కుమారుడు తిరుపతి కి తెలియడంతో కంగారుపడ్డాడు. ఓ వైపు ఇరు కుటుంబాలు పేదలు కావడం పెండ్లి ఏర్పాట్లు చేయడం మళ్ళీ పెండ్లి అంటే ఖర్చు అవుతుందని భావించారు. ఎలాగైనా గురువారం పెద్దలు నిర్ణయించిన ముహూర్తం కు పెండ్లి చేసుకోవాలనే పట్టుదలతో ఇరుకుటుంబ సభ్యలను ఒప్పించాడు. శైలజ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వచ్చి వైద్యుల కు విషయము చెప్పారు. వరుడు మంచి మనసును అర్థం చేసుకున్న వైద్యులు పెండ్లికి ఒప్పుకున్నారు. వైద్యులే పెండ్లి పెద్దలుగా మారారు. బెడ్ పై ఉన్న శైలజకు తిరుపతి మాంగళ్యధారణ చేసాడు. ఇద్దరు పూల దండలు మార్చుకుని దంపతులుగా మారారు. వధువు కుటుంబ సభ్యులు, వరుడు కోరిన మీదట పెండ్లికి అనుమతి ఇచ్చామని వైద్యుడు ఫణికుమార్ తెలిపారు. శైలజ కు బుధవారం ఆపరేషన్ చేశామని ఆయన చెప్పారు...

# కొండగట్టు ఆలయంలో చోరీ

**కరీంనగర్:**

జగిత్యాల జిల్లాల మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగింది. గురువారం రాత్రి ప్రధాన ఆలయంలో రెండు విగ్రహాలు చోరికి గురయ్యాయి. ప్రధాన ఆలయంలోని గర్భగుడిలో రెండు విగ్రహాలు, విలువైన వెండి వస్తువులు దొంగిలించినట్లు తెలుస్తోంది. 15 కిలోల వెండితో పాటు కొన్ని బంగారు ఆభరణలు చోరీకి గురైనట్లు సమాచారం. వీటి విలువ సుమారు రూ. 9 లక్షల వరకు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. విషయం తెలుసుకున్న మల్యాల సీఐ ఆలయానికి చేరుకున్నారు. వెంటనే డాగ్ స్క్వాడ్‌తో సోదాలు ప్రారంభించారు. స్పెషల్ టీమ్స్ ఫింగర్ ప్రింట్స్ సేకరించే పనిలో పడ్డాయి. ఆలయాన్ని మూసివేసిన అధికారులు విచారణ జరుపుతున్నారు. పోలీసులు సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. ఆలయం వెనుక గుట్ట దిగువన సీతమ్మ బావి వరకూ వెళ్లి డాగ్ స్క్వాడ్ ఆగింది. ఇదిలా ఉంటే ఆలయంలో రాత్రి పూట నలుగురు హోంగార్డులు సెక్యూరిటీగా ఉన్నారు. కొండగట్టు ఆలయ చరిత్రలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఇదేతొలిసారి. ముసుగు వేసుకున్న ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇక ఇటీవల కొండగట్టు అభివృద్ధి కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాజా బడ్జెట్ లో నిధులు కేటాయించడంతో పాటు ముఖ్యమంత్రి నేరుగా ఆలయాన్ని సందర్శించారు. దీంతో కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కింది. తాజాగా ఈ దొంగతనం వ్యవహారంతో మరోసారి అంజన్న ఆలయం వార్తల్లో నిలిచింది.

## సీబీఐ ముందు ఎంపి అవినాష్ రెడ్డి హాజరు

**కడప**

మా జీ మంత్రి వివేకా హత్య కేసులో రెండోసారి విచారణకు ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ముగింపుకు చేరుతున్నట్టే పరిణామాలు జరుగుతున్నాయి. తాజాగా రెండో సారి కడప ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు హాజరయ్యారు. ఆయన్ను అధికారులు పలు రకాల ప్రశ్నలు వేసినట్లు సమాచారం. తొలిసారి విచారణకు హాజరైనప్పుడు పలు ప్రశ్నలకు ఎంపీ సమాధానాలు చెప్పలేదన్నల విషయం తెలిసిందే. అయితే, ఈ నేపథ్యంలో మరోసారి పాత ప్రశ్నలతో పాటు.. దస్తగిరి చెప్పిన అంశాలపై.. హత్య జరిగిన రోజు ఎవరు పాత్ర ఏంటి అన్న విషయాలపై విచారణ చేసారు. మరోవైపు సీబీఐ కార్యాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి. అవినాష్ రెడ్డికి మద్దతుగా ఆయన అనుచరులు అక్కడకు చేరుకున్నారు. ఆయనకు అనూకలంగా నినాదాలు చేస్తూ.. పరిస్థితి గందరగోళంగా మారడంతో.. సీబీఐ అధికారులు అవినాష్ రెడ్డి అనుచరులను అక్కడ నుంచి పంపించివేసారు.

# టీడీపీ ఆఫీసు పరిశీలించిన బాబు

**విజయవాడ :**

గన్నవరంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. మూడు రోజుల క్రితం జరిగిన ఘర్షణల్లో ధ్వంసమైన తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని, తగలబెట్టిన వాహనాలను పరిశీలించారు. దాడి వివరాలను పార్టీ నేతలు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దాడులకు గురైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శలు, పర్యటనవ తర్వాత చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ఆర్సీపీ లీడర్లు, పోలీసులపై తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసులతో కలిసి వచ్చి, వారి సహకారంతో దాడులు చేయడం కాదని సూచించారు. ప్రత్యర్థులకు దమ్ముంటే టైం ఫిక్స్ చేసి ఎన్ని వేల మందితో వస్తారో రావాలని సవాల్ చేశారు. తేల్చుకోడానికి తాము సిద్ధమేనని చంద్రబాబు హెచ్చరించారు. పోలీసుల్ని పక్కన పెట్టి ముందుకు వస్తే అక్కడే తేల్చుకుందామన్నారు. గన్నవరంలో పోలీసులు దొంగల్లా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు చంద్రబాబు. ఘటనా స్థలానికి బాధితుల కోసం ఆన్‌డ్యూటీలో వచ్చిన అడ్వకేట్ పై కూడా కేసు పెట్టారని అన్నారు. పోలీసుల్ని రెచ్చగొట్టి ఇప్పుడెవరు తప్పులు చేసినా... చివరకు పోలీసులకే శిక్షపడుతుందని హెచ్చరించారు. బెదిరిస్తే పారిపోయే పార్టీ తమది కాదని అన్నారు. వెనుకబడిన వర్గానికి చెందిన దొంతు చిన్నా ఇంటిపై రౌడీలు దాడి చేయడాన్ని ఖండించారు చంద్రబాబు. తాను ఎయిర్ పోర్టుకు వస్తే 1000 మంది పోలీసులను పెట్టారని .. గన్నవరం ఏమైనా పాకిస్తాన్‌లో ఉందా అని ప్రశ్నించారు. టీడీపీ ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే అసలు దాడులే జరిగేవి కాదన్నారు. గన్నవరం సిఐ బీసీ వర్గానికి చెందినవాడైతే అట్రాసిటీ కేసులు ఎలా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి రాగానే ఈ ఘటనలపై ఎంక్వైరీ వేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినా ఎప్పుడు అడ్డుకోలేదన్నారు. పార్టీ కార్యాలయంపై దాడులు చేసిన వారిపై ఇప్పటి వరకు విచారణ స్టార్ట్ చేయలేదన్నారు చంద్రబాబు. బాధితులు టీడీపీ వాళ్లైతే వాళ్ల మీదే కేసులు పెట్టారని, పోలీసుల తీరు చూసి అంతా సిగ్గుతో తలదించు కుంటున్నారన్నారు. పోలీసులు చేసిన సిగ్గుమాలిన పనిని వారి ఇళ్లలో కుటుంబ సభ్యులు సమర్థిస్తే తాను కూడా సమర్థిస్తానని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలనపోయే వరకు పోరాడుతూనే ఉంటానన్నారు. టీడీపీ కార్యాలయం మీదే కదా దాడి అని వదిలేస్తే భవిష్యత్‌లో ఎవరికి రక్షణ లేకుండా పోతుందని హెచ్చరించారు చంద్రబాబు. ప్రభుత్వం మీద పోరాడటానికి ప్రజలే ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలో ఉన్న పాలనను తరిమి కట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. గెలిపించుకున్న వారినే కొట్టించిన ఎమ్మెల్యేను అంతా గుర్తు పెట్టుకోవాలని, వడ్డీతో సహా తిరిగి చెల్లిద్దామన్నారు. మళ్లీ మంచిరోజులు వస్తాయని కార్యకర్తలకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. గన్నవరంలో టీడీపీ శ్రేణుల్ని కాపాడుకుంటానని చెప్పారు చంద్రబాబు. ప్రజలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. విమర్శలకు సమాధానాలు చెప్పాలని, చేతకాని వాళ్లే ఇలా దౌర్జన్యాలు చేస్తారని, పోలీసుల్ని అడ్డు పెట్టుకుని దాడులు చేస్తారని ఎద్దేవా చేశారు. గన్నవరంలో జరిగిన దుర్మార్గాన్ని రాష్ట్ర ప్రజలంతా చూశారని, టెర్రరిస్ట్‌లు కూడా అలా చేయరని, గన్నవరం ప్రజలందరిని భయభ్రాంతులు చేశారని చంద్రబాబు ఆరోపించారు.

# గ్యాస్ లీక్ పై మాక్ డ్రిల్

**కాకినాడ**

కాకినాడ సముద్రతీరంలో అమ్మోనియా గ్యాస్ లీకేజీ సంఘటన తీవ్ర కలకలం రేపింది. అమ్మోనియా గ్యాస్ నుంచి వెదజల్లుతోన్న రసాయన దుర్వాసన పీల్చుకున్న కార్మికులు, సిబ్బంది, మత్స్యకారులు ఊపిరి ఆడకపోవడంతో ఎక్కడికక్కడే స్పృహతప్పి సొమ్మసిల్లి పడిపోయారు. కొంతమంది వాసన తాళలేక ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ఉరుకులు, పరుగులు తీశారు. అక్కడ ఏంజరుగుతుందో తెలియని అమోమయ పరిస్థితి నెలకొంది. కోరమండల్ రసాయన పరిశ్రమ నుంచి లీకైన అమ్మోనియా గ్యాస్ లీకేజీని గుర్తించిన అధికారులు హుటాహుటీన ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్, పోలీసు, ఫ్యాక్టరీ సిబ్బంది రంగంలోకి దిగారు. గ్యాస్ లీకేజీని గుర్తించి దానిని అదుపు చేశారు. క్షతగాత్రులు, సొమ్మసిల్లి స్పృహతప్పి పడిపోయిన బోధితులకు ప్రథమ చికిత్స అందించిన అనంతరం పలు వాహనాలు, అంబులెన్స్‌ల ద్వారా ఎన్‌డీఆర్ సిబ్బంది సమీపంలోగల కోరమండల్, మెడికోవర్ ఆసుపత్రులు, పునరావాస సహాయ కేంద్రాలకు తరలించి వైద్యం అందించారు. గ్యాస్ లీకేజీపై బాధితులు కలెక్టర్ కార్యాలయానికి ఫోన్ చేయగా అది పనిచేయకపోవడంతో ఆర్డీవోకు సమాచారం అందించారు. ప్రమాద తీవ్రతను తెలియజేసే అల్లారం పనిచేయకపోవడంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. అమ్మోనియా గ్యాస్ లీకేజీ దుర్ఘటన సమాచారం అందుకున్న కలెక్టర్ కృతికా శుక్లా హుటాహుటీనా సంఘటనా స్థలానికి చేరుకుని నివారణ, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ కసరత్తు అంతా మాక్ డ్రిల్‌గా తెలియడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## భూ సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలం

**బద్వేలు**

బద్వేల్ నియోజకవర్గం లో భూ సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేండ్ల. వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నాడు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లోనీ కాశి నాయన నుండి అట్లూరు మండలం వరకు అన్ని మండలాలలో భూకబ్జాలు, వాటిపైన దొంగ ఆన్ లైన్లో ఎక్కువైనాయని వీటిని పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగ పూర్తిగా విఫలం చెందారని ఆయన అన్నాడు రెవెన్యూ డిపార్ట్మెంట్ లోనే చిన్న చిన్న ఉద్యోగస్తులే ఈ భూ కబ్జాదారులకు గ్రామ వి ర్ ఓ లు వత్తాసు పలికి వాళ్ళు కబ్జా చేయడంలో ప్రత్యక్షంగా వీళ్ళ పాత్ర ఉందని ఆయన అన్నాడు పేదలకు న్యాయం జరగాలంటే రెవెన్యూ అధికారుల స్థానభ్రంశం జరగాలని అప్పుడే రెవిన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నాడు. రెవెన్యూ డివిజన్ ఏర్పడిన కూడా ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజలు ఆరోపించుతున్నారని ఆయన అన్నాడు .ఇప్పటికైనా అవినీతి అధికారులపై ఆర్డిఓ దృష్టి పెట్టాలని కబ్జాలకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అదేవిధంగా అవినీతికి పాల్పడుతున్న అధికారులపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పడిగే వెంకటరమణ, ఆకా చంద్రశేఖర్ లు పాల్గొన్నారు

# జిమ్ లో యువ కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్ :**

హైదరాబాద్ రాజేంద్రనగర్ లో కార్డియాక్ అరెస్ట్ కు గురైన ఓ వ్యక్తి ప్రాణాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ కాపాడారు. నడిరోడ్డుపైనే ఆ వ్యక్తికి కానిస్టేబుల్ సీపీఆర్ చేసి ప్రాణాలు దక్కడంలో కీలక పాత్ర పోషించాడు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బస్సు దిగిన బాలాజీ అనే వ్యక్తికి గుండెపోటు వచ్చింది. ఎల్బీ నగర్ నుంచి బాలాజీ అనే వ్యక్తి ఆరంఘర్ వైపు ప్రయాణిస్తున్నాడు. ఆరంఘర్ చౌరస్తాలో దిగగానే బాలాజీ గుండెపోటుతో కుప్పకూలాడు. అతణ్ని గమనించి ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్ వెంటనే సీపీఆర్ చేశారు. ఛాతీపై గట్టిగా పదే పదే ప్రెస్ చేసి బాలాజీ ప్రాణాన్ని రాజశేఖర్ కాపాడారు. అనంతరం బాలాజీని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిన్న ఒక్కరోజే హైదరాబాద్ నాలుగు కార్డియాక్ అరెస్ట్ ఘటనలు వెలుగులోకి వచ్చాయి. నిన్న (ఫిబ్రవరి 23) పాత బస్తీలో ఓ పెళ్లి వేడుకలో పెళ్లి కుమారుణ్ని ముస్తాబు చేస్తున్న వ్యక్తి కుప్పకూలిపోయాడు. కాలాపత్తార్‌లో మహమ్మద్ రబ్బాని అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. ఇటీవల



తమ బంధువుల వివాహ వేడుకకు హాజరయ్యాడు. ఈ కార్యక్రమంలో బంధువులంతా ఉత్సాహంగా పాల్గొని వరుడిని ముస్తాబు చేస్తున్నారు. ఇంతలో మహమ్మద్ రబ్బాని పెళ్లి కొడుకు వద్దకు వచ్చి.. అతడి పాదాలకు పసుపు రాస్తుండగా ఉన్నట్టుండి కూర్చున్న చోటే కుప్పకూలిపోయాడు. వెంటనే గమనించిన బంధువులు అయన్ని స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయినా ఆయన చనిపోయారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు ధ్రువీకరించారు. రబ్బాని మరణంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మహమ్మద్ రబ్బాని వరుడి పాదాలకు పసుపు రాస్తూ కుప్పకూలిన దృశ్యాలను బంధువులు ఫోన్‌లో వీడియో తీశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీటిని చూసిన వారు భయానికి గురవుతున్నారు. జిమ్‌లో కసరత్తులు చేస్తూ 24 ఏళ్ల యువ పోలీస్ కానిస్టేబుల్ కార్డియాక్ అరెస్ట్ తో అక్కడికక్కడే కుప్పకూలాడు. అనంతరం ఆస్పత్రికి తరలించగా అతడు చనిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారు. బోయిన్‌పల్లికి చెందిన ఈ కానిస్టేబుల్ పేరు విశాల్. 2020 బ్యాచ్ కానిస్టేబుల్స్ శిక్షణలో పాల్గొన్నాడు. ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. చదువు పూర్తయిన వెంటనే కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడిన ఈ యువకుడు 24 ఏళ్లకే ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులను తీవ్రమైన విషాదంలో ముంచింది. ఇతను జిమ్‌కు వెళ్లగానే వార్మ్అప్ చేసే సమయంలో ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. దీనికి సంబంధించి పుష్ అప్స్ పూర్తి చేశాక కిందికి వంగి స్ట్రెచెస్ చేస్తుండగా నేలపై కూలిపోయాడు. తోటి వారు గమనించి అతణ్ని ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే చనిపోయాడు.

# చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధతో బోధించాలి

**నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూలు జిల్లా చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధతో కృత్యాధార పద్ధతిలో బోధించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వెలదండ ప్రాథమిక పాఠశాల (యం. ఆర్.సి) ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల మన ఊరు మన బడి కార్యక్రమం కింద మంజరు అయి ప్రారంభోత్సవం చేసుకున్న ఈ పాఠశాలలో మనఉరు మన బడి కింద అన్ని మౌళిక సదుపాయాలు సమకురాయ లేదా విద్యా బోధన ఎలా జరుగుతుందో పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రంలో భాగంగా 90 నిమిషాల పాటు ఎలాంటి విద్యాబోధన చేస్తున్నారు, ఎంతమంది విద్యార్థులకు చదవటం, రాయడం, గుణింతాలు వస్తాయని అడిగారు. పిల్లలతో పుస్తకం చదివించారు. ఎఫ్.ఎల్.ఎన్ రికార్డు



పరిశీలించారు. ద్వి భాష పాఠ్యపుస్తకాలు పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారిని ముందు వరుసలో కూర్చోపెట్టి బొధించాలని ఆదేశించారు. ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ మీటింగ్ ను సమర్థవంతంగా నిర్వహించి తల్లుదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. తహసిల్దార్ చంద్రశేఖర్, యం.ఈ.ఓ శంకర్ నాయక్, ఇంచార్జి ఎంపిడిఓ, పాఠశాల ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ మద్దతుగా ఐక్యరాజ్య సమితి

**న్యూఢిల్లీ :**

ష్యా ఉక్రెయిన్ మధ్య ఏడాదిగా యుద్ధం జరుగుతూనే ఉంది. ఇప్పటికీ ఈ వివాదం ఓ కొలిక్కి రాలేదు. తగ్గినట్టే తగ్గి మళ్లీ క్షిపణుల దాడులు చేస్తోంది రష్యా. అటు ఉక్రెయిన్ కూడా గట్టిగానే బదులు చెబుతోంది. ఫలితంగా..రోజురోజుకీ పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే ఐక్యరాజ్య సమితి కీలక నిర్ణయం తీసుకుంది. జనితిబివట ఔజీబితినీనిబ ఉవనివతీజీశ్రీ ంబబవఎశ్రీఎ (జఔఉం) ఉక్రెయిన్‌కు సంబంధించిన ఓ తీర్మానం ప్రవేశపెట్టింది. తక్షణమే రష్యా సేనలు ఉక్రెయిన్ నుంచి వెనుదిరగాలని, యుద్ధం ఆపేయాలని తేల్చి చెప్పింది. యుద్ధం మొదలై ఏడాది కావస్తున్న సందర్భంగా ఈ తీర్మానం తీసుకొచ్చింది. 141 ఓట్లతో ఈ తీర్మానానికి ఆమోదం లభించింది. అయితే...భారత్, చైనా మాత్రం ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డ్మిట్రో కులెబా ఈ తీర్మానంపై సంతోషం వ్యక్తం చేశారు. కేవలం పశ్చిమ దేశాలే కాకుండా మిగతా దేశాలు కూడా ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలవడాన్ని ప్రశంసించారు. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలు కూడా ఉక్రెయిన్‌కు సపోర్ట్ ఇస్తున్నాయనడానికి ఇదే నిదర్శనం అని తేల్చి చెప్పారు. అయితే...ఈ తీర్మానానికి బెలారస్, మాలి, నికరాగువా, రష్యా, సిరియా,ఉత్తరకొరియా, ఎరిటెరా దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. రష్యాకు మిత్రదేశమైన బెలారస్...ఈ తీర్మానంలో మార్పులు చేర్పులు చేయాలని పట్టు పట్టింది. ఉక్రెయిన్‌కు అండగా నిలిచిన దేశాలకు అధ్యక్షుడు జెలెన్‌స్కీ థాంక్స్ చెప్పారు. ట్విటర్‌లో వరుసగా పోస్ట్‌లు చేశారు. నిజానికి..ఇప్పటికే ఐక్యరాజ్య సమితి అసెంబ్లీలో 5 సార్లు రష్యాకు వ్యతిరేకంగా తీర్మానాలు ప్రవేశ పెట్టారు. గతేడాది అక్టోబర్‌లో పాస్ చేశారు. ఉక్రెయిన్‌ను రష్యా అక్రమంగా హస్తగతం చేసుకోవాలని చూడడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టగా 143 ఓట్లు ఉక్రెయిన్‌కు అనుకూలంగా వచ్చాయి. దాదాపు రెండ్రోజుల పాటు అసెంబ్లీలో ఇప్పటికే చర్చలు జరిగాయి. 75 దేశాలకు చెందిన దౌత్యవేత్తలు ఈ అంశంపై చర్చించారు. ఉక్రెయిన్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# నాని పుట్టినరోజు సందర్భంగా 'దసరా' నుంచి గూస్ బంప్స్ గ్లింప్స్, మాస్ అప్పీలింగ్ పోస్టర్ విడుదల



పుట్టినరోజును జరుపుకుంటున్న నేచురల్ స్టార్ నానికి అన్ని వర్గాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా నాని పాన్ ఇండియా చిత్రం 'దసరా' మేకర్స్ మాస్ అప్పీలింగ్ పోస్టర్ తో పాటు గ్లింప్స్ వీడియోని విడుదల చేశారు. పోస్టర్‌లో లుంగీ కట్టుకున్న నాని కళ్ళజోడు ధరించి బీడీ తాగుతూ ఊర మాస్‌గా ఆకట్టుకున్నారు. ధరణిని ఘనంగా స్వాగతిస్తున్న డప్పు దరువులు కూడా పోస్టర్‌లో అలరిస్తున్నాయి.

గ్లింప్స్ వీడియోలో ధరణిగా నాని ఆడిన ఊర మాస్ క్రికెట్ మెస్మరైజ్ చేసింది. లుంగీ కట్టుకొని బీడీ తాగుతూ క్రీజ్ లో బ్యాట్ పట్టుకొని బాల్ కోసం ఎదురుచూసిన ధరణి.. బాల్ ని సిక్సర్ గా మలిచి.. బ్యాట్ ని గాల్లో విసిరేసి.. నడుచుకుంటూరావడం.. గూస్ బంప్స్ తెప్పించింది. ఈ గ్లింప్స్ కు సంతోష్ నారాయణ్ సమకూర్చిన నేపథ్య సంగీతం మాస్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. అలాగే నాని బర్త్ డే సందర్భంగా 'దసరా' కు తెలుగు రాష్ట్రాల్లోని 39 కేంద్రాల్లో కౌంట్‌డౌన్ ఇన్‌స్టాలేషన్‌లు ఏర్పాటు చేశారు. ఇది ఇండియన్ సినిమాల్లోనే మొట్టమొదటి మాసీవ్ ఫీట్. సినిమా విడుదలకు కౌంట్‌డౌన్ ప్రారంభమై, విడుదల తేదీ వరకు ప్రతి రోజు థియేటర్లలో కటౌట్‌లను మారుస్తారు. తరువాత, కౌంట్‌డౌన్ ఇన్‌స్టాలేషన్‌లు దేశవ్యాప్తంగా ఉన్న ఇతర నగరాల్లో ఏర్పాటు చేస్తారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. టీజర్‌కి అన్ని వైపుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో మేకర్స్ డబుల్ ఎనర్జీతో సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన 'దసరా' దేశంలోనే భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. మార్చి 30న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాలో నానికి జోడిగా కీర్తి సురేష్ నటిస్తోంది.

# అంతిమ తీర్పు" టైటిల్ లాంచ్



శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి ధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం "అంతిమ తీర్పు" ఈ చిత్రానికి ఏ.అభిరాం దర్శకత్వం వహిస్తున్నారు. డి. రాజేశ్వరరావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.తాజాగా ఈ చిత్ర బృందం టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.
అమిత్ తివారి మాట్లాడుతూ.. ప్రొడ్యూసర్ గారిని కలిసినప్పుడు ఆయన లో ఒక ప్యాషన్ చూసాను నేను. ఒక మంచి సినిమా తియ్యాలి అని తపన ఆయనలో నాకు కనిపించింది. డి.రాజేశ్వరరావు లాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి ఎంతో అవసరం. షూటింగ్ మంచి హెల్తీగా జరిగింది.
సాయి ధన్సిక మాట్లాడుతూ... ఒక సినిమాకు సపోర్ట్ ఇచ్చేది కేవలం మీడియా వాళ్ళే, మీ అందరికి పెద్ద థాంక్స్ అండి. ఈ సినిమాలో అందరు మంచి కేరక్టర్స్ చేసారు. ఒక సినిమాకి ప్రొడ్యూసర్ ఎంత అవసరం అనేది ఈ సినిమా చేస్తున్నప్పుడే నాకు అర్థమైంది. మంచి కథతో మీ ముందుకు వస్తున్నాం. ఎప్పటిలానే ఈ సినిమాకు మంచి సపోర్ట్ ఇస్తారని కోరుకుంటున్నాం. డైరెక్టర్ అభిరాం మాట్లాడుతూ... ఇంతకు ముందు ముత్యాల సుబ్బయ్య గారి చాలా సినిమాలకు నేను పనిచేసాను. ఈ సినిమా ఒక విలేజ్ బ్యాక్డ్రాప్ లో జరుగుతుంది. ఈ సినిమాలో సాయి ధన్సిక అద్భుతంగా చేసింది. ఈ సినిమాలో సాయి ధన్సిక, అమిత్ తివారి, నాగమహేష్ గారు మంచి పాత్రలు చేసారు.కోటి గారు మంచి ట్యూన్స్ ఇచ్చారు. నిర్మాత డి. రాజేశ్వరరావు గారు మంచి సపోర్ట్ చేసారు. త్వరలో ఈ సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం.
నటీనటులు: సాయి ధన్షిక, విమల రామన్, దీపు,సత్య ప్రకాష్ ,గణేష్ వెంకట్ రామన్,అమిత్ తివారీ, చిత్రం శ్రీను,నాగ మహేష్ కోటేష్ మానవ్, మహేంద్రనాథ్, ఫణి,వెంకట్,ల్యాబ్ షార్త్,శరత్ కళ్యాణ్, భవ్య,శ్రీమణి,శిరీష,మురళి బొబ్బిలి,సునీత మనోహర్

# పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మార్టిన్'.. టీజర్ లాంచ్



ధృవ సర్జా భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'మార్టిన్'తో అలరించటానికి రెడీ అయ్యారు. వాసవి ఎంటర్‌ప్రైజస్ బ్యానర్‌పై ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో ఉదయ్ కె.మెహతా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సినిమా టీజర్‌ను గురవారం బెంగుళూరులో రిలీజ్ చేశారు. ఘనంగా జరిగిన ఈవెంట్‌కు భారీ సంఖ్యలో అభిమానులు, స్టార్స్ హాజరయ్యారు. టీజర్‌లోని యాక్షన్ ఎలిమెంట్స్, ధృవ్ సర్జా నటన, యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు, విజువల్స్‌కి ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈవెంట్‌లో టీజర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో చిత్ర యూనిట్ ప్రత్యేకంగా ముచ్చటించింది.
అద్దూరి సినిమా తర్వాత ధృవ సర్జా, ఎ.పి.అర్జున్ కాంబినేషన్‌లో మార్టిన్ సినిమా రూపొందింది. టీజర్‌ను చూసిన వారందరూ యాక్షన్ సన్నివేశాలు నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయని అప్రిషియేట్ చేస్తున్నారు. రవి వర్మ, రామ్ లక్ష్మణ్‌ను గూజ్ బంప్స్ తెప్పించేలా ఎక్స్‌ట్రార్డినరీ యాక్షన్ సీక్వెన్స్‌లను అందించారు. అద్భుతమైన సంగీతంలోనే కాదు.. బ్యాగ్రౌండ్ స్పెషలిస్ట్‌గా తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్న మణి శర్మ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. సత్య హెగ్డే సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన 'మార్టిన్' త్వరలోనే తుపానులాంటి క్రేజ్‌తో దేశాన్ని కమ్మేయనుంది. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో మార్టిన్ సినిమా రిలీజ్‌కి సిద్ధమవుతుంది.

# 'అవసరానికో అబద్ధం" గ్రాండ్ లాంచ్



మనిషి జీవితంలో నిజానికి ఎంత ఇంపార్టెన్స్ ఉందో అబద్దానికి కూడా అంతే ఇంపార్టెన్స్ ఉందని చెప్పే సందేశాత్మక చిత్రమే "అవసరానికో అబద్దం". శ్రీమతి ఝాన్సీ, శ్రీ కృష్ణమూర్తి యలమంచిలి సమర్పణలో గ్లోబల్ ఎంపవర్ బ్రాడ్ కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై డాక్టర్ శివకుమార్ చికిన గారి సహకారంతో త్రిగున్, రుబాల్ షేక్ రావత్ జంటగా ఆయాన్ బొమ్మాళిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ జై యలమంచిలి నిర్మిస్తున్న నూతన చిత్రం పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్ లోని రామా నాయుడు స్టూడియోలో వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి నిర్మాత దిల్ రాజు, తెలుగు నిర్మాతల మండలి ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, నిర్మాత సురేష్ బాబు, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ దామోదర్ కోలేటి, చిత్ర నిర్మాత తమ్ముడు రమేష్ యలమంచిలి, విజయవాడ తూర్పు వై. సి. పి. ఇంచార్జ్
దేవినేని అవినాష్, ఆంధ్రప్రదేశ్ బి. జే. పి సెక్రటరీ నాగభూషణం పాతూరి, బి. జే. పి నేషనల్ ఫైనాన్సియల్ స్పోక్ పర్సన్ లంకా దినకర్, రాజేంద్ర ఎనిగల్ల, శంకర్ చెన్నం శెట్టి చీఫ్ గెస్ట్ గా రావడం జరిగింది. పూజా కార్యక్రమాల అనంతరం హీరో హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత దిల్ రాజు క్లాప్ కొట్టగా, తెలుగు నిర్మాతల మండలి ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేసారు. నిర్మాత సురేష్ బాబు గారు గౌరవ దర్శకత్వం వహించారు.
అనంతరం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్ర దర్శకుడు ఆయాన్ బొమ్మాళి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో అబద్ధం అనేదానికి చాలా ఇంపార్టెన్స్ ఉంది. ఎంతగా అంటే చిన్నప్పుడు గోరుముద్దలు తినకపోతే బూచోడు ఎత్తుకు పోతాడు అని అమ్మ చెప్పే అబద్దం నుండి,మనం చనిపోయేముందు మనం బెడ్ మీద ఉన్నప్పుడు కూడా డాక్టర్ వచ్చి నీకేం కాదని చెప్పే ధైర్యం
వరకు, మనిషి జీవితంలో అబద్దానికి చాలా ఇంపార్టెంట్స్ ఉందని చెప్పే సందేశాత్మక చిత్రమే "అవసరానికో అబద్దం".అలాగే మహాభారతంలో శ్రీ కృష్ణుడు కొన్ని సందర్భాల్లో అబద్దం ఆడవచ్చు అని చెప్పాడు. దానిని ఆదర్శంగా తీసుకొని కమర్శియల్ వేలో సినిమాటిక్ గా సినిమా తీస్తే ఎలా ఉంటుందనే ఐడియాతో చేసిన కథ ఇది.ధర్మం కాపాడాలి అంటే ధర్మ రాజు తోనే అబద్ధం ఆడించాలనే స్ట్రాంగ్ క్యారెక్టర్ హీరోది. మణిశర్మ గారు మా సినిమాకు మ్యూజిక్ చేయడం చాలా సంతోషంగా ఉంది. మంచి కథతో చేస్తున్న ఈ సినిమా అన్ని వర్గాల వారికీ కచ్చితంగా నచ్చుతుంది. అన్నారు.

# 'బలగం'.. మార్చి 3న గ్రాండ్ రిలీజ్

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మిస్తోన్న సినిమా 'బలగం'. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్ రామ్, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'యు' సర్టిఫికేట్ పొందిది. ఇప్పుడు మేకర్స్ బలగం సినిమాను మార్చి 3న రిలీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా.. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ "'బలగం' సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సినిమాకు యు సర్టిఫికేట్ వచ్చింది. కొత్త కాన్సెప్ట్ సినిమాలను చేస్తూ కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే ఉద్దేశంతో హర్షిత్, హన్షిత కలిసి దిల్ రాజు ప్రొడక్షన్స్‌ను స్టార్ట్ చేశారు. అందులో భాగంగా వేణుతో బలగం సినిమాను చేశాం. ఈ సినిమాను మార్చి 3న మీ ముందుకు తీసుకు వస్తున్నాం. తెలంగాణ పల్లెటూరి నేపథ్యంలో సాగే సినిమా. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్ రామ్‌లు సహా ప్రతి ఒక పాత్ర మిమ్మల్ని హాంట్ చేస్తుంది. సినిమాను చూసిన వారందరూ అప్రిషియేట్ చేశారు.
సినిమాలో హీరో తాత పాత్రలో నటించిన సుధాకర్ రెడ్డిగారు, హీరో తండ్రి పాత్రలో నటించిన జయరాం, అలాగే నారాయణ పాత్రలో మురళీధర్, హీరో మేనత్త పాత్రలో విజయ లక్ష్మి, హీరో తల్లి పాత్రలో స్వరూప, హీరో బాబాయ్ పాత్రలో మొగిలి ఇలా పాత్రలన్నీ మనకు గుర్తుండిపోతాయి. ఒకట్రెండు మినహా మిగిలిన పాత్రలన్నింటిలో కొత్త వారినే తీసుకున్నాం.
భీమ్స్ సంగీతంలో కాసర్ల శ్యామ్ రాసిన పాటలు హృదయాలకు హత్తుకుంటాయి. మంచి ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు ఎమోషన్స్ కూడా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఊరు పల్లెటూరు సాంగ్ పొట్టి పిల్ల సాంగ్‌లకు సూపర్బ్ రెస్పాన్స్ వస్తున్నాయి. సినిమా ఆర్గానిక్‌గా ఆడియెన్స్‌లోకి పాటలు వెళ్లాయి. సినిమా మీకు తప్పకుండా నచ్చుతుంది" అన్నారు.
నటీనటులు: ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్ రామ్, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, రూప లక్ష్మి, జయరాం, విజయలక్ష్మి తదితరులు



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950